జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా)
సహకారంతో బహుజన
రాజ్యాధికారం సాధిద్దాం

శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

సంపుటి 15 సంచిక 178 విశాఖపట్నం | సోమవారం 27 ఫిబ్రవరి 2023 | 8 పేజీలు | వెల : 5.00

## రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ డబ్బులు



ఢిల్లీ: రైతుల కోసం మోడీ సర్కార్ రైతుల కోసం ఎన్నో పథకాలను అందుబాటులోకి తీసుకువస్తోంది. రైతుల కోసం ప్రవేశపెట్టిన పథకాల్లో పీఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకం ఒకటి. ఈ స్కీమ్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఏడాదికి రూ.6000 చొప్పున సాయం అందిస్తోంది. ఈ సాయం మూడు విడతల్లో రూ.2000 చొప్పున అందిస్తోంది. ఇప్పటి వరకు 12వ విడత డబ్బులు రైతుల ఖాతాల్లో చేరగా, ఇప్పుడు 13వ విడత రానుంది. ఈ సాయం కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. ఇది వరకు ఈ మొత్తం జనవరి 28వ తేదీ లోగా రైతుల ఖాతాల్లో జమ అవుతాయని భావించగా, ఇప్పటి వరకు అందలేదు. తాజాగా ఈ పీఎం కిసాన్ విడుదలకు సంబంధించి క్లారిటీ వచ్చింది. ఫిబ్రవరి 27న ప్రధాన నరేంద్ర మోడీ ఈ మొత్తాన్ని రైతుల ఖాతాల్లోకి విడుదల చేయనున్నారు. సోమవారం కర్ణాటకలో మోడీ పర్యనట ఉండటంతో అక్కడ ఈ డబ్బులను రైతుల ఖాతాల్లోకి విడుదల చేయనున్నారు. ఈ 13వ విడత సుమారు 11 కోట్ల మందికి అందనుంది. నివేదికల ప్రకారం పీఎం కిసాన్ పథకం లబ్ధిదారులకు ప్రధాని మోదీ సుమారు రూ. 16000 కోట్లు పంపిణీ చేయనున్నారు. అయితే ఈ స్కీమ్‌లో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి. ఇలాంటి వాటిని నిరోధించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. అనర్హులు సైతం ఈ పథకం కింద డబ్బులు పొందుతున్నారు. అలాంటి వారిపై కేంద్ర అధికారులు ప్రత్యేక నిఘా పెడుతున్నారు. అనర్హులైన వారిన గుర్తించి జాబితా నుంచి ఏరివేసే పనిలో ఉంది కేంద్రం. ఇప్పటి వరకు డబ్బులు పొందిన వారిని గుర్తించి ఆ డబ్బులను రికవరీ చేసేందుకు చర్యలు తీసుకుంటోంది.

**ఈ-కేవైసీ తప్పనిసరి**

ఇక పీఎం కిసాన్ డబ్బులు పొందుతున్న రైతులకు ఈ-కేవైసీ తప్పనిసరి చేసింది కేంద్రం. పీఎం కిసాన్ సాయం పొందుతున్న రైతులు ఈ కేవైసీ చేసుకోవడం తప్పనిసరి.

ఆధార్‌ను అనుసంధానం చేసుకోవాల్సి ఉంటుంది. ఈకేవైసీ చేసుకోలేని రైతులకు ఈ 13వ విడత డబ్బులు అందవు. ఆధార్‌తో పాటు భూమికి సంబంధించిన వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది.

## మోదీ-షాలతో ఏపీ గవర్నర్ భేటీ..



ఢిల్లీ: ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఆదివారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని, కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిశారు. శనివారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్కడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గవర్నర్, ఆదివారం మధ్యాహ్నం ప్రధాన మంత్రిని ఆయన నివాసంలో కలిశారు. సాయంత్రం గం. 6.15 సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. శుక్రవారం గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఎస్. అబ్దుల్ నజీర్ ఆ వెంటనే ఢిల్లీ పర్యటన చేపట్టి రాజ్యాంగ పెద్దలు, కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిశారు. సోమవారం సాయంత్రం ఆయన విజయవాడకు తిరుగుప్రయాణం కానున్నారు.


## మేడికో విద్యార్థిని ప్రీతి కన్నుమూత

### మృత్యువుతో పోరాడీ ఓడిన మేడికో విద్యార్థిని ప్రీతి..



వరంగల్: వరంగల్ ఎమ్‌జీఎమ్ హాస్పిటల్‌లో మెడిసిన్ చేస్తున్న ప్రీతి చనిపోయింది కాదు.. కాదు మనమే చంపేసుకున్నాం. జీవించే హక్కును ఆమెనుంచి మనమే లాక్కున్నాం.. సామాజిక పరిస్థితులే ప్రీతిని మట్టుబెట్టాయంటే కరెక్టేమో. బుద్ధిగా చదువుకునే ఒక తెలివైన అమ్మాయి ప్రాణాన్ని నిలువునా తీసేసిన ఈ మొత్తం వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో ఒక సంచలనం. నాలుగురోజులుగా మృత్యువుతో పోరాడుతున్న మెడికో ప్రీతి ఆరోగ్యం చివరివరకూ మెరుగుపడనే లేదు. మొదటినుంచి ఆమె పరిస్థితి విషమంగానే ఉన్నట్టు చెప్పాయి నిమ్స్ వైద్యుల హెల్త్ బులెటిన్లు. ఆదివారం కూడా ఆమెకు వెంటిలేటర్, ఎక్మోపైనే ట్రీట్‌మెంట్ జరిగింది. ప్రీతికి కంటిన్యువస్‌గా డయాలసిస్ చేస్తూనే వచ్చారు డాక్టర్లు. ఐనా.. ఓటమిని ఒప్పుకుని, పోరాటాన్ని చాలించి.. మృత్యు కౌగిలికే చేరిపోయింది ప్రీతి. ప్రీతి బ్రెయిన్ డెడ్‌తో మృతి చెందినట్లు నిమ్స్ వైద్యులు ప్రకటించారు. ప్రీతిది ఆత్మహత్యా, లేక హత్యా.. ఇదొక అంతుబట్టని మిస్టరీగా మారిందిప్పుడు. ఎమ్‌జీఎమ్‌లో సీనియర్ పీజీ సైఫ్ వేధింపులే ప్రీతి చావుకు దారితీశాయన్నది మెయిన్ వెర్షన్. ఒక సీనియర్‌గా తనకు సహకరించాల్సింది పోయి వేధించినట్టు ఆమె చివరి మాటల ద్వారా తెలుస్తోంది. ఆమె తల్లి దండ్రులు మాత్రం. అతడే తమ కూతుర్ని పొట్టన బెట్టుకున్నారని ఆవేదనతో చెబుతున్నారు.

## ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా అరెస్ట్



ఢిల్లీ: మద్యం లిక్కర్ కేసులో ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియాను సీబీఐ అధికారులు ఆదివారం అరెస్ట్ చేశారు. ఆదివారం ఉదయం నుంచి ఆయన్ను సీబీఐ అధికారులు విచారించారు. ఈ సందర్భంగా మనీశ్ సిసోడియా మీడియాతో మాట్లాడుతూ తనను సీబీఐ అధికారులు అరెస్ట్ చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇందుకోసం ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్‌ను దారి మళ్లించారు.

**8 గంటల విచారణ తర్వాత అరెస్ట్ చేసిన సీబీఐ**

అంతకుముందు లిక్కర్ స్కామ్ కేసులో విచారణకు ఈ నెల 19న హాజరు కావాలని మనీశ్ సిసోడియాను సీబీఐ అధికారులు కోరారు. తానే ఆర్థిక మంత్రిత్వశాఖ నిర్వహిస్తున్నందున వచ్చే ఆర్థిక సంవత్సర బడ్జెట్ రూపకల్పనలో నిమగ్నమైనందున తనకు సమయం ఇవ్వాలని సీబీఐ అధికారులను మనీశ్ సిసోడియా కోరారు. దీనికి అంగీకరించిన సీబీఐ అధికారులు ఆదివారం విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. ఆదివారం ఎనిమిది గంటల పాటు విచారించిన తర్వాత ఆయన్ను అరెస్ట్ చేస్తున్నట్లు సీబీఐ అధికారులు తెలిపారు.


## భగ్గుమన్న కేజ్రీవాల్

**మనీశ్ సిసోడియా అరెస్ట్ డర్టీ పాలిటిక్స్..**



ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా అమాయకుడు అని ఢిల్లీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. లిక్కర్‌స్కామ్ కేసులో మనీశ్ సిసోడియాను ఆదివారం ఎనిమిది గంటలు ప్రశ్నించిన తర్వాత అరెస్ట్ చేస్తున్నట్లు సీబీఐ అధికారులు ప్రకటించారు. దీనిపై అరవింద్ కేజ్రీవాల్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. మనీశ్ సిసోడియాను అరెస్ట్ చేయడం ద్వారా కేంద్రం మురికి రాజకీయాలు చేస్తున్నదని మండి పడ్డారు. ఆయన అరెస్ట్‌తో మురికి రాజకీయాలు చేస్తున్నారు. మనీశ్ సిసోడియా ను అరెస్ట్ చేయడంతో ప్రజల్లో ఆగ్రహజ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి ఒక్కరూ ఏం జరుగుతుందన్న విషయాన్ని గమనిస్తున్నారు. ప్రజలు ప్రతి అంశాన్నిఅర్థం చేసుకుంటున్నారు. ప్రజలు దీనికి ప్రతిస్పందిస్తారు. ప్రజల స్పందనే మాకు మరింత స్ఫూర్తినిస్తుంది. మా పోరాటం మరింత బలోపేతం అవుతుంది అని అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. మనీశ్ సిసోడియా ను తప్పుడు కేసులో అరెస్ట్ చేశారని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపించారు. సిసోడియా అరెస్ట్‌కు, ఏ విచారణతో సంబంధం లేదని ఆప్ నేత అతిషి పేర్కొన్నారు. ఏడాది కాలంగా ఆయన ఒక్క రూపాయి అవినీతికి పాల్పడినట్లు బీజేపీ ఎటువంటి ఆధారాలు చూపలేకపోయింది. ఆయన అరెస్ట్‌కు, ఏ కేసు విచారణకు సంబంధం లేదని స్పష్టం చేశారు. ఇప్పుడు ఈ కేసు కోర్టు ముందుకెళుతుందని, సిసోడియా ఒక్కరూపాయికి అవినీతికి పాల్పడినట్లు బీజేపీ రుజువు చేయలేదన్నారు.

## బలవంతులకు తలవొగ్గడమే సావర్కర్ ఐడియాలజీ..!: రాహుల్



రాయపూర్: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపైన, ఆయన దేశభక్తి మోడల్‌పైన రాహుల్ గాంధీ ఆదివారంనాడు విమర్శలు గుప్పించారు. బలవంతులకు తలవొగ్గడమే సావర్కర్ ఐడియాలజీ అని వ్యాఖ్యానించారు. భారత్ జోడో యత్రలో తనకు ఎదురైన అనుభవాలను, యాత్రకు లభించిన విశేష ప్రజాదరణను గుర్తుచేసుకున్నారు. ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయపూర్‌లో కాంగ్రెస్ 85వ ప్లీనరీ చివరిరోజైన ఆదివారంనాడు సదస్సును ఉద్దేశించి రాహుల్ ప్రసంగిస్తూ, భారత్ జోడో యాత్ర నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని ఉన్నారు. "నా దేశం కోసం కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకూ నడిచాను. వేలాది మంది నాతోనూ, పార్టీతోనూ మమేకమయ్యారు. రైతుల సమస్యలన్నింటినీ విని, వారి బాధలేమిటో ఆకలింపు చేసుకున్నాను. మహిళలు, యువకుల ఆవేదనను అర్థం చేసుకున్నాను. లక్షలాది మంది యాత్రలో మాతో కలిసి నడిచారు. మంచు, వర్షాలు, ఎండలను కూడా లెక్కచేయకుండా ఎంతో సాహసంగా మాతో కలిసి ప్రయాణించారు. భారత్ జోడో యాత్ర ద్వారా కశ్మీర్ యువకుల్లో త్రివర్ణ పతాకం పట్ల ప్రేమను పాదుకొలిపాం" అని చెప్పారు. ఆరోగ్యం బాగోలేనప్పుడు సహజంగానే తాను అసహనంగా ఉంటానని, కాలినొప్పితో ఇలాంటి అసహనానికి గురైనప్పటికీ భారత్ జోడో యాత్ర ప్రారంభించే సరిగా ఒక్కసారిగా అదంతా మటుమాయమైందని తెలిపారు. భరతమాత నుంచి అందిన సందేశంతో తనకు ఎంతో బలం చేకూరిందని అని రాహుల్ అన్నారు. అధికారిక నివాసాన్ని ఖాళీ చేయమని వాళ్లు (కేంద్రం) చెప్పినప్పుడు ఎంత క్లిష్ట పరిస్థితిని తమ కుటుంబ ఎదుర్కోవాల్సి వచ్చిందో తనకు బాగా గుర్తుందని రాహుల్ అన్నారు. ఆయన ఈ వ్యాఖ్యలు చేసినప్పుడు ప్లీనరీలో పాల్గొన్న సోనియాగాంధీ సహా కాంగ్రెస్ కార్యకర్తలు చిరునవ్వులు చిందిస్తూ రాహుల్‌ను ఉత్సాహపరచడం కనిపించింది. భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని కేంద్రప్రభుత్వం విద్వేష ప్రచారం ద్వారా దేశాన్ని ధ్వంసం చేస్తోందని రాహుల్ ఆరోపించారు. భారత్ జోడో యాత్రలో చివరిగా జమ్మూకశ్మీర్‌లో తాను అడిగనప్పుడు ముఖ్యంగా యువత ఎంతో ఆదరంగా ముందుకు వచ్చి కశ్మీర్‌లో పర్యటించినందుకు తనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారని గుర్తు చేశారు. కశ్మీర్‌లో మతం పేరుతో యువత వివక్షకు గురవుతోందని ఆరోపించారు. బలమైన ఆర్థిక వ్యవస్థ అయిన చైనాతో ఎలా ఫైట్ చేస్తామని ఇటీవల ఒక ఇంటర్వ్యూలో కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చేసిన వ్యాఖ్యలను నేరుగా ఆయన పేరు ప్రస్తావించకుండా రాహుల్ తప్పుపట్టారు. "భారత ఆర్మీ శక్తిసామర్థ్యాలను శంకిస్తూ మాట్లాడిన ఆ మంత్రి పేరును నేను ప్రస్తావించదలచుకోలేదు. ఇది నిశ్చయంగా బలవంతులకు తలవంచడమనే సావర్కర్, ఆర్ఎస్ఎస్ ఐడియాలజీనే. బలమైన ఆర్థిక వ్యవస్థగా ఉన్న చైనాతో ఎలా పోరాటగలమని అనడం దేశభక్తి ఎంతమాత్రం కాదు, పిరికితనం" అని అన్నారు.

పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
E-mail : ambedkarrajaneethimovement@gmail.com website : www.puleambedkarrajyadhikarasamithi.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాగుదాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

ప్రధాన ఆశయాలు

సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి కదలి రండి.

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.
5. డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం, క్రిస్టియన్, ఎస్సీ, ఎస్టీ, బుద్దిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం : కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతా కులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సరాలలో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా... వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా http://www.puleambedkarrajyadhikarasamithi.com/ వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించు కునేందుకు రండి.. కదలి రండి...

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది

Contact No : 7660027683

# పిడిఎఫ్ నిర్మాణాత్మక ప్రతిపక్షం: ఎమ్మెల్సీ కె.ఎస్

## ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపుకు యూటీఎఫ్ ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపు..

### యూటీఫ్ పల్నాడు జిల్లా ప్రధమ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్సీ కె.ఎస్.



పల్నాడు జిల్లా, నరసరావుపేట. ఫిబ్రవరి 26 (ప్రజా పాలన ప్రతినిధి): 800 ఏళ్ల క్రితమే కుల మతాలకు అతీతంగా అందరూ ఒక్కటే అని చాటి చెబుతూ చాపకూడు సిద్ధాంతం ద్వారా చాటి చెప్పిన బ్రహ్మనాయుడు పుట్టిన పల్నాడు ప్రాంతం భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 దాటినా ఆర్థికంగా విద్య పరంగా వెనుకబడి ఉందని కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పల్నాడు రోడ్డులోని కొత్త రఘురామయ్య కళాశాల ఆడిటోరియం నాగటి నారాయణ ప్రాంగణంలో ఆదివారం యూటీఎఫ్ పల్నాడు జిల్లా ప్రధమ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి యూటీఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్ కుమార్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా ఎస్.టి.ఎఫ్.ఐ జెండాను యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్, యూటీఎఫ్ జెండాను పూర్వ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ. నాగేశ్వరరావులు ఆవిష్కరించి వందనం చేయగా ఉపాధ్యాయులు జాతీయ గీతాలు ఆలపించారు. ఎమ్మెల్సీ కె.ఎస్ మాట్లాడుతూ విద్య పరంగా వెనుకబడిన పల్నాడు జిల్లాలో 60 శాతం ఉన్న అక్షరాస్యత శాతాన్ని పెంచేందుకు యూటీఎఫ్ కొత్త ఎ ం ఎ ్ ౦ ్ ఇ ల ు రూపొందించాలన్నారు. పల్నాడు జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ప్రభుత్వం కళాశాలలు ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి పాటుపడాలన్నారు. యూటీఎఫ్ లక్ష్యం అందరికి విద్య ఉపాధ్యాయుల సంక్షేమమని గుర్తు చేశారు. ఆర్టికల్ 21 ఏ ప్రకారం ప్రాథమిక విద్య ప్రతి ఒక్కరికి ప్రాథమిక హక్కుని ప్రతి ఒక్కరికి విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తు చేశారు. దేశంలో 2 కోట్ల మంది బాల కార్మికులు ఉన్నారని పల్నాడు జిల్లాలో 1.50 లక్షల మంది ఉన్నారన్నారు. కరోనా సమయంలో 2020 లో ప్రధాని మోడీ చీకటి జీఓ ద్వారా ప్రవేశ పెట్టిన జాతీయ విద్యా విధానం (ఎన్.ఈ.పి) 2020 రాజ్యాంగ విరుద్ధమని ఎన్.ఈ.పి ని యూటీఎఫ్ సంపూర్ణంగా వ్యతిరేకిస్తోందన్నారు. మోడీ విద్యా రంగంలో మతతత్వాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. దేశంలో ఇప్పటికే 50 శాతం విద్య కార్పొరేటికరణ అయిందని ఇది పెంచేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్నారు.

పిడిఎఫ్ నిర్మాణాత్మక ప్రతిపక్షం....

2007 లో ఊపిరి పోసుకున్న పిడిఎఫ్ నిర్మాణాత్మక ప్రతిపక్షమని మొదటి నుండి పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు విద్యార్థులు కోసం ప్రజల కోసం ఉపాధ్యాయుల కోసం కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఉపాధ్యాయులను నిరాశకు గురి చేశారని ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు ఉపాధ్యాయులకు తీరని ద్రోహం చేస్తున్నాయన్నారు. ప్రాథమిక పాఠశాలలను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని విలీన వలన దుష్ఫలితాలు వస్తాయన్నారు. పలాస నుండి అనంతపురం వరకు యూటీఎఫ్ చేపట్టిన బస్సు యాత్ర లో 100 కు పైగా ప్రాథమిక పాఠశాలలు పరిశీలించి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత గుర్తించడం జరిగిందన్నారు. యుటీఎఫ్ ప్రజలలో ఒక భాగమని ప్రజా కోర్టులో వైసిపికి పరాభవం తప్పదన్నారు. ప్రభుత్వం చెబుతున్న జిపిఎస్ ఎలా అమలు చేయాలో కూడా తెలియని వైసిపి ఉపాధ్యాయ ఉద్యోగుల కోరిక మేరకు సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరణ చేయాలని సిపిఎస్ పై 2100 నాటి లెక్కలు చెప్పడం ప్రభుత్వ అవివేకమన్నారు. సిపిఎస్ రద్దు రాజకీయ లక్ష్యంగా పోరాటం చేసేందుకు యుటీఎఫ్ ఉపాధ్యాయులు కట్టుబడి వుండాలన్నారు. పిడిఎఫ్ 15 ఏళ్లుగా సమర్ధవంతంగా పని చేస్తోందని ఉత్తరాంధ్ర ప్రకాశం నెల్లూరు రాయలసీమ లో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపుకు యూటీఎఫ్ ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పిడిఎఫ్ ప్రజల పక్షమని ప్రజల గొంతుకని ప్రభుత్వాలు మంచి చేస్తే బలపరుస్తామని చెడు చేస్తే ప్రతిఘటిస్తామన్నారు. విశాఖ ఉక్కు ప్రయివేటీకరణపై మాట్లాడే దమ్ము వైసిపి, టిడిపి, జనసేనకు లేదని కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పిడిఎఫ్ అభ్యర్థులు మండలిలో గొంతు విప్పుతున్నారన్నారు. దేశ రాష్ట్ర భవిష్యత్ పిడిఎఫ్ లక్ష్యమన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం 10 మంది లోపు విద్యార్థులు ఉన్న పాఠశాలలను దగ్గరలో ఉన్న పాఠశాలల్లో విలీనం చేయడం వలన పిల్లలు చదువులకు దూరం కావడమే కాకుండా వేలాది పోస్టులు రద్దయి భవిష్యత్తులో డీఎస్సీల నిర్వహణ జరగక నిరుద్యోగులు నష్టపోతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో విద్యా రంగంలో అనిచ్చితి పరిస్థితి ఏర్పడిందని నూతన విద్యా విధానం వలన జరిగే ప్రమాదకర పరిణామాలను ఉపాధ్యాయులు ముఖ్యంగా సామాజిక స్పృహ కలిగిన యుటిఎఫ్ ఉపాధ్యాయులు అధ్యయనం చేయాలని వీటికి వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. యూటీఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ టీ అమ్మినంత సులువుగా దేశ ప్రధాని మోడీ ప్రభుత్వ రంగ సంస్థలను బొగ్గు గనులతో పాటు పంచభూతాలను అమ్మగలరని ఎద్దేవా చేశారు. కరోనా సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటే రూ 21 వేల లక్షల కోట్లు అధాని అంబానీ నీరవ్ మోడీలకు రాయితీలు కల్పించిన కేడి ప్రధాని మోడీ అంటూ వ్యాఖ్యానించారు. భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందుందన్నారు. జాతీయ విద్యా విధానం పేరుతో ఊరి బడిని దూరం చేస్తే యూటీఎఫ్ పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వ ఒత్తిడితో విద్యా శాఖ మంత్రి దగ్గర నుండి ఉన్నతాధికారులు చివరికి జిల్లా,మరియు మండల విద్యా శాఖ అధికారులు వరకు ఉపాధ్యాయులను సమాజంలో దోషులుగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. హక్కులు బాధ్యతలు గుర్తెరిగి యూటీఎఫ్ పని చేసి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. సిఐటియు నాయకులు ఎస్.ఆంజనేయ నాయక్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సిఐటియు, యూటీఎఫ్ కలిసి పని చేయాలని కోరారు. అనంతరం యూటీఎఫ్ పూర్వ జిల్లా అధ్యక్షులు ఏ.నాగేశ్వరరావు తో పాటు పలువురు ప్రముఖులు జాతీయ విద్యా విధానం వలన కలిగే నష్టాలపై ఉపాధ్యాయుల సమస్యలు విద్యా రంగ పరిణామాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ చైర్మన్ టి.ఎస్.ఎల్.ఎన్ మల్లేశ్వరరావు, రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ఎం హనుమంతరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ నెంబర్ ఎన్.కుమార రాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి జి విజయసారధి, సహాధ్యక్షులు ఎన్. సుందరరావు, ఏ. బాగేశ్వరిదేవి కోశాధికారి జె.వాల్యానాయక్, జిల్లా కార్యదర్శిలు టి.తిరుపతి స్వామి ,ఎం.మోహన రావు,ఆడిట్ కమిటీ జిల్లా కన్వీనర్ షేక్. జమాల్, సిపిఎస్ జిల్లా కమిటీ కన్వీనర్ టి.అరుణ్ కుమార్,జిల్లా ఆడిట్ సభ్యులు ఎండి అబ్దుల్ గఫార్ జిల్లా వ్యాప్తంగా యుటిఎఫ్ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థుల భారీ మెజారిటీ లక్ష్యంగా పిఎల్ఆర్ కన్వెన్షన్లో కీలక సమావేశం

### సమావేశంలో పాల్గొన్న తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి




శ్రీకాళహస్తి ప్రజాపాలన ప్రతినిధి :వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డిల విజయమే లక్ష్యంగా భారీ మెజారిటీ ధ్యేయంగా నేడు పి.ఎల్.ఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా నాయకులు సమావేశామయ్యారు. ఈ సమావేశంలో కార్యచరణ ప్రణాళికపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర అటవీ మరియు ఖనిజాభివృద్ధి శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పర్యాటక శాఖా మంత్రి ఆర్కే రోజా, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, కె.ఆదిమూలం, పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిమ్మగడ్డ వారి పాలెంలో ప్రత్యేక పూజలు పాల్గొన్న ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా. పత్తిపాడు. ఫిబ్రవరి 26. (ప్రజాపాలన ప్రతినిధి.): పత్తిపాడు మండలం నిమ్మగడ్డ వారి పాలెం గ్రామంలో అంకమ్మతల్లి పోతురాజు స్వామి వారి దేవాలయం నందు 9వ వార్షికోత్సవం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,గోపిరెడ్డి పెద్దిరెడ్డి . ఈ కార్యక్రమంలో సానికొమ్ము కోటిరెడ్డి ,మోరా సాంబిరెడ్డి ,రామాంజి ,పేరయ్య ,హనుమంత్ రావు ,మరియు మండల నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## జగనాసుర రక్తచరిత్ర పుస్తక ఆవిష్కరణ.. తెదేపా నాయకులు



గోకవరం ప్రజా పాలన ఫిబ్రవరి 26 వైయస్ వివేకానంద హత్య రాష్ట్రంలో సంచలనం రేపుతుంది. 2019 మార్చి 15 తెల్లవారుజామున వివేకానంద హత్య జరిగింది. సుమారు నాలుగు సంవత్సరాల తర్వాత గుండెపోటుకి గొడ్డలివేటు కి మధ్య ఏమి జరిగిందనే విషయాలను సిబిఐ బయటకు పెట్టింది సూత్రధారలను, పాత్రధారుల లిస్ట్ ఫైనల్ చేసింది. రాష్ట్రంలో ఏ మూల చూసినా ఈ హత్య కోసమే చర్చ. ఈ నిజాన్ని ప్రజలకు తెలియజేయడం కోసం ఇంటింటికి జగనసుర రక్త చరిత్ర అనే కార్యక్రమం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ చేపట్టింది. ఇందులో భాగంగా స్థానిక గోకవరంలో తెదేపా సీనియర్ నాయకులు బత్తుల.సత్తిబాబు ఇంటి వద్ద మండల అధ్యక్షుడు మంగరౌతు.రామకృష్ణ ఆధ్వర్యంలో జగనాసుర రక్త చరిత్ర పుస్తక ఆవిష్కరణ జరిగింది. తెదేపా నాయకులు మాట్లాడుతూ, వివేకానంద రెడ్డిని అతి కిరాతంగా హత్య చేసి గుండెపోటుగా చిత్రీకరించి ప్రజలను నమ్మించినారని అన్నారు. వివేకా కూతురు సునీతారెడ్డి సమయానికి రాకపోయి ఉంటే చివరకు పోస్టుమార్టం కూడా జరిగేది కాదని, ఇంత దారుణమైన హత్య యొక్క రక్తపు మరకలను చెరిపి,రాష్ట్ర ప్రజల ముందు గొడ్డలి వేటును గుండెపోటుగా చిత్రీకరించారని ఇది చాలా దారుణమైన సంఘటనని తెలియజేశారు. పోస్టుమార్టం నివేదికలో హత్య అని తెలిసిన తర్వాత ఆ హత్యను అప్పటి ప్రభుత్వంపై నెట్టి వేసి, చంద్రబాబు,లోకేష్ లే ఈహత్య చేయించారని నారాసుర రక్త చరిత్ర తన పత్రికలో కథనాలు వ్రాయించి తద్వారా ప్రజలను అయోమయానికి గురి చేసారని గోకవరం తెదేపా నాయకులు వైసీపీపై ధ్వజమెత్తరు. వివేక కూతురు ఎన్నిసార్లు న్యాయం చేయమని ప్రాథేయపడినా మన రాష్ట్రంలో న్యాయం జరగకపోగా, ఆమెను మానశిక క్షోభకు గురి చేసే విధంగా కొంతమంది వైసీపీ నాయకులు మాట్లాడటం జరిగిందని, మన రాష్ట్రంలో న్యాయం జరగదని తెలిసి చివరకు సుప్రీంకోర్టు ద్వారా సిబిఐ ఎంక్వయిరీ లో మరికొన్ని సంచలమైన విషయాలు వెలుగు చూశాయని తెదేపా నాయకులు తెలిపారు. గూగుల్ టేక్ అవుట్ ద్వారా వైసిపి నాయకులు కుట్ర బయటపడిందని, వైసిపి నాయకుల చుట్టూ ఉచ్చు బిగుస్తోందని, అతి త్వరలోనే హత్య లో భాగమైనటువంటి నాయకులందరూ జైలు పాలుకాక తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాము రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి ఉంగరాల. రాము, బత్తుల. సత్తిబాబు, మాజీ జెడ్పిటిసి పాలూరి.బోసుబాబు, గునిపే.భరత్, పోసిన. ప్రసాద్, నలమహారాజు,కోనా. శివనాయుడు,మేడిశెట్టి. వీరబాబు,మింది. నరేంద్ర,గంటిపూడి. శ్రీధర్, నాగు, మోటపర్తి. ఆనంద్,జక్కల.చిన్ని,కొల్లపు. చంటి, పినిపే. అభిషేక్, వడ్లపాటి. పవన్ తదితరులు పాల్గొన్నారు.

## చార్లీ చాప్లిన్ కామెడి క్లబ్ చే గొట్టాపుకు అర్థిక సహాయం



గుడివాడ : ప్రముఖ రంగస్థల నటి గొట్టాపు శివకుమారి ఇటీవల అనారోగ్యానికి గురియై శస్త్ర చికిత్స చేయవలసి ఉన్నదని వైద్యులు తెలుపాడంతో గుడివాడ- చార్లీ చాప్లిన్ కామెడీ క్లబ్ సభ్యులు ఆదివారం అవెుకు అర్థిక సహాయని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు నరహరిశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో క్లబ్ తరపున రూ.5 వేలు, యార్లగడ్డ ఫైన్ ఆర్ట్స్ వ్యవస్థాపకులు యార్లగడ్డ సత్యనారాయణచే రూ.10 వేలు మెత్తం రూ15వేలు ఆర్థికసహయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మట్టా రాజా, శీరం శ్రీనివాసరావు, వంగా శ్రీనివాస్(వంశీ), ఆర్.వి.ఎల్ నరసింహారావు,కుంపటి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ శాంతి కోరుతు బైకు ర్యాలీ: ఫాదర్ లూయిస్‌రాజు



గుడివాడ : ప్రపంచ శాంతిని కోరుతు అవిలాపురి చిన్న తేరిజమ్మ దేవాలయం(ఆర్సియంచర్చి) గుడ్‌మెన్‌పేట విచారణ పరిధిలోని సుమారు 50 మంది దీక్షపరులు గుడివాడ నుండి పెద్దఆవుటుపల్లి లోని జోషప్ తంబి సమాధి వద్దకు బైక్‌ల ర్యాలీగా వెళ్ళారు. ఆదివారం స్థానిక గుడ్‌మెన్‌పేటలోని ఆర్సియం దేవాలయం వద్ద విచారణ గురువు ఫాదర్ మండపాటి లూయిస్‌రాజు బైకు ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ నేడు ప్రపంచంలో శాంతి లేదన్నారు. ఒక దేశంపై మరోక దేశం, ఒక రాష్ట్రంపై మరో రాష్ట్రలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తు శాంతిని లేకుండ చేస్తునరన్నారు. అందుకు శ్రమల కాలంలో కొంతమంది దీక్షలు స్వీకంరిచి ప్రతేక ప్రార్ధనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దీక్షపరులు ఎంతో నిష్ఠతో శాంతితో ఉంటారన్నారు. అందుకే వారి ద్వార ప్రపంచానికి శాంతి కలగాలని గుడివాడ నుండి పెద్ద ఆవుటపల్లి వరకు బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫారిస్ కమిటి సభ్యులు, దీక్షపరులు పాల్గొన్నారు.

## చౌడేపల్లి(మం)అంకుతోటపల్లి వద్ద వ్యక్తి హత్య



చిత్తూరు జిల్లా:మృతుడు కర్ణాటక రాష్ట్రం చింతమణికు చెందిన శ్రీనివాసులు (25.సం)గా గుర్తింపు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న చౌడేపల్లి పోలీసులు.

## తెలుగు మహిళలపై పోలీసుల దాడి గర్హనీయం



నరసాపురం, ఫిబ్రవరి 26 (ప్రజాపాలన ప్రతినిధి) :శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన పోలీసు అధికారి తన బాధ్యతను మరిచిపోయి మీసం మెలేసి, తొడగొట్టి తెలుగు మహిళా నేతలను, నాయకులను రెచ్చగొట్టిన విధానం చూస్తుంటే కొంతమంది పోలీసులు రక్షకులుగా కాకుండా భక్షకులుగా తయారయ్యారని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి విమర్శించారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలో కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయవీధుల్లో ఆక్రమణల తొలగింపు వ్యవహారంలో సిఐ తమ్మిశెట్టి మధు, వైసిపీ నేతలతో కలిసి తెలుగు మహిళలు, కౌన్సిలర్ సుధారాణి, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు పర్వీను భానులపై దాడిచేసి లాఠీచార్జి చేయడాన్ని డాక్టర్ రాజ్యలక్ష్మి తీవ్రంగా ఖండించారు. భవిష్యత్తులో ఆ పోలీస్ అధికారి మరో గోరంట్ల మాధవలా తయారవ్వాలని ఉవ్విళురుతున్నట్లున్నారని ఆమె ఎద్దేవా చేసారు. అధికార పార్టీ అండ చూసుకుని పోలీసులు రౌడీల్లా తయారవుతున్నారడానికి ప్రత్యక్ష నిదర్శనం ఈ సంఘటనని అన్నారు. యధా నాయకుడు తథా పోలీసులు చందాన ఈ పోకడ ఉందని గన్నవరం సంఘటన మరువకముందే అదేవిధంగా కదిరిలో పోలీసులు రౌడీల్లా ప్రవర్తించడం హేయమైన చర్యని తెలుగు మహిళా నేతల పట్ల అసభ్య పదజాలంలో దురుసుగా ప్రవర్తించిన సి.ఐ బేషరతుగా క్షమాపణ చెప్పాలని, డి.జి.పి అతనిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని డాక్టర్ రాజ్యలక్ష్మి ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు.



శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం తాటిపర్తి పంచాయతీ మల్లెగుంట గ్రామం నింద్ర జయమ్మ పెద్దకర్మ కార్యక్రమానికి హాజరైన బొల్లినేని జగన్నాథం నాయుడు మిత్ర బృందం

## ఎంఆర్పీఎస్ అధ్యక్షులుగా కంభంపాటి కిరణ్ నియామకం



జి.కొందూరు:ఫిబ్రవరి 26:(ప్రజా పాలన న్యూస్):ఇబ్రహీంపట్నం మండలంలోని ఎస్సి కమ్యూనిటీ హాల్ లో ఆదివారం ఏపి ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు,చైర్మన్ పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ నాయకత్వంలో,నూతన కమిటీల నియామక పక్రియ జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ పేరుపోగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, తుమ్మలపాలెం గ్రామానికి చెందిన కంభంపాటి కిరణ్ ను ఏపి ఎంఆర్పీఎస్ అధ్యక్షులుగా ఇబ్రహీంపట్నం మండలంకు నియమించడం జరిగిందన్నారు.అలాగే ఎస్సి వర్గికరణ–మాదిగల సమగ్రాభివృద్ధే అంతిమ లక్ష్యంగా,అలాగే ఎంఆర్పీఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన ప్రతి పిలుపును చిత్తశుద్ధితో ఆచరిస్తూ పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మందా నాగ మల్లేశ్వరరావు,మైలవరం నియోజకవర్గం అధ్యక్షులు నల్లమోతు సురేష్,జి.కొండూరు మండల అధ్యక్షులు కోపురు ఏడుకొండలు, లక్ష్మణ్,పల్లి సత్యనారాయణ,ఇరుకు మహేష్,గుద్దేటి మధు సుధన్,చాట్ల శ్రీను,నల్లమోతు డేనియల్ తదితరులు, పాల్గొన్నారు.

## నకిలీ బంగారం నిందితుల అరెస్ట్



పొన్నూరు ఫిబ్రవరి26( ప్రజా పాలన ప్రతినిధి): పొన్నూరు మండలం ములుకుదురు గ్రామానికి చెందిన ఉసిరికాయల శాంతి పట్టణంలోని కసుకర్రు రోడ్డులో కొబ్బరికాయలు కొట్టు పెట్టి జీవనం సాగిస్తుంది. ఈనెల 22వ తేదీన చేబ్రోలు మండలం సుద్ధపల్లి గ్రామానికి చెందిన చంబేటి బుల్లియ్య, చంబేటి కనకమ్మ వచ్చి బంగారపు రంగు కలిగిన ఇత్తిడి బిళ్ళ ఇచ్చి నిజమైన బంగారం చౌకగా అమ్ముతున్నామని నమ్మించి ఆమె వద్ద నుంచి 2 లక్షల రూపాయలు తీసుకొని వెళ్లిపోయారు. ఇత్తడి బిళ్ళలు కొనుగోలు చేసిన ఉసిరికాయల శాంతి మోసపోయానని గ్రహించి పొన్నూరు అర్బన్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. తెనాలి డిఎస్పి స్రవంతిరాయ్ ఆదేశాల మేరకు అర్బన్ సీఐ బాబి, ఎస్సైలు హసీమ్, రామబ్రహ్మం , సిబ్బంది టీములుగా ఏర్పడి ఆదివారం ముద్దాయిలను చేబ్రోలు నారాకోడూరు సెంటర్లో అరెస్ట్ చేసి విలేకరుల ముందు హాజరు పరిచారు. వారి వద్ద నుంచి రెండు లక్షల రూపాయల రికవరీ చేసినట్లు తెలిపారు. త్వరలో ముద్దాయిలను కోర్టుకు హాజరు పరుస్తామని సీఐ బాబి తెలిపారు .

## వాణిజ్యవిభాగం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన కౌన్సిలర్ బాలకృష్ణకు ఘన సన్మానం



చీరాల, ఫిబ్రవరి 26, ప్రజాపాలన : చీరాల ఎన్ ఆర్ అండ్ పి ఎం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, స్థానిక వార్డు కౌన్సిలర్, వాకర్స్ అసో సియేషన్ సభ్యులైన చీమకుర్తి బాలకృష్ణ, బాపట్ల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షునిగా నియమింపబడిన సందర్భంగా, శుభాకాంక్షలు తెలియ జేసి, ఘనంగా సన్మానించారు. వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులుగా నియమితులైన కౌన్సిలర్ చీమకుర్తి బాలకృష్ణ చేతుల మీదుగా, చైతన్య మనో వికాస రిహాబిలిటేషన్ సెంటర్ నిర్వా హకులు వెంకన్న బాబుకి, 25 కిలోల బియ్యం బస్తా అందజే యించారు.కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్అధ్యక్షులు అమరా వీరాంజనేయులు, సెక్రటరీ పోలుదాసు రామకృష్ణ, దోగుపర్తి వెంకటసురేష్, మునిసిపల్ కమీషనర్ ఏసయ్య, గుర్రం బదరి, శీరాం రమేష్, డేగల తిరుపతిరావు, చింతా రమేష్, సుధాకర్, మధు, గుంటూరు శ్రీనివాస రావు, పి. జగన్మోహన రావు, వాక ర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 28న జరిగే టైలర్స్‌డేను విజయవంతం చేయండి: లంకపల్లి లాజర్

గుడివాడ : ఈ నెల 28న గుడివాడలో టైలర్స్‌డే వేడుకలను టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ వర్కింగ్ అధ్యక్షులు లంకపల్లి లాజర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 28న తేదిన స్థానిక టైలరింగ్ బజార్‌లో టైలర్స్ జెండాను ఆవిష్కరిచడం అనతరం ఊరిగింపును నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం స్థానిక ఎన్‌జీవోస్ హోంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిలుగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని), మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు, పిన్నమనేని బాబ్జీ, ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాము, ఆర్‌డివో, మున్సిపల్ కమిషనర్, వైసీపీ నాయకులు దుక్కిపాటి, గొర్ల తదితరులు పాల్గొటారన్నారు. ఈ కారక్రమాకి ప్రతి టైలర్ పాల్గొని విజయవంతం చేయాలని లాజర్ తెలిపారు.

# విశేషంగా ఆకట్టుకున్న సందీప్ స్కూల్ సైన్స్ ఎగ్జిబిషన్

### ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన ప్రముఖ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ భాస్కరరావు

### బాల శాస్త్రవేత్తలను తలపించేలా విద్యార్థుల విశేష ప్రతిభ







చీరాల, ఫిబ్రవరి 26, ప్రజాపాలన : వినూత్న విద్యావిధానంతో, జిల్లాస్థాయి ర్యాంకులనే కాకుండా, ప్రతి ఏడాది నూటికి నూరు శాతం పదో తరగతి పరీక్షా ఫలితాలు సాధిస్తూ, మంచి పేరు పొందిన ప్రముఖ విద్యా సంస్థ సందీప్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో, సైన్స్ దినోత్సవం సంద ర్భంగా, ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ అందర్నీ విశేషంగా ఆకట్టు కుంది. స్థానిక రామ మందిరం వీధిలోని, సందీప్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో, ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను, వి.ఆర్.ఎస్. అండ్ వై.ఆర్.ఎన్. కళాశాల పిజి డిపార్ట్మెంట్ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ వి.కె. భాస్కర రావు ప్రారంభించారు. అనం తరం ఎగ్జిబిషన్ లోని ఆయా ప్రయోగాల ప్రదర్శనను, ఎంతో ఆసక్తికరంగా తిలకించి, ఎగ్జిబిషన్ నిర్వాహకులను, ఉపాధ్యాయులను,విద్యార్థులను అభినందించారు. సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శనలో, బాల శాస్త్రవేత్తలను తలపించేలా, విద్యార్థులు వినూత్న ప్రయోగా లను ప్రదర్శించారు. ప్రతిప్రయోగాన్ని ఆసక్తికరంగా వివరిస్తూ, బాలశాస్త్రవేత్తలను తలపించేలా, తమ ప్రతిభను కనబరిచి, విద్యార్థులు ఆహుతులను అబ్బుర పరిచారు. ఆహారపదార్థాల నుండి అంతరిక్షం వరకు, ప్రకృతి నుండి తయారయ్యే సహజసిద్ధమైన వస్తువు లు, ప్రస్తుతం ప్రజలు అధికంగా వినియోగిస్తున్న కల్తీ వస్తువుల మధ్య తేడాను, వాటి వల్ల కలిగే హానికరమైన అంశాలను, వీక్షకులకు అర్థమ య్యేలా విద్యార్థులు వివరించిన తీరు ప్రశంసనీయం. వివిధ ఫలాల ప్రదర్శన, నేషనల్ సింబల్స్‌ని యూకేజీ విద్యార్థులు వివరించటం, మానవ జీర్ణ వ్యవస్థ, జెసిబి మోడల్ లను, 9వతరగతి విద్యార్థులు వివరించిన తీరు, సౌరశక్తి, మానవ శరీరభాగాలు, నీటి చక్రము, జంతుప్రదర్శన శాల తదితర పలు ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణలుగా నిలిచాయి. విశిష్టఅతిథిగా హాజరై ప్రోత్సహించిన, స్కూల్ వ్యవస్థాపకులు, ఆంగ్ల ద్రోణా చార్యగా పేరొందిన డాక్టర్ టి.వెంకటేశ్వర్లు (టీవీ సార్)నిర్వహణలో,స్కూల్ ప్రిన్సిపాల్స్ దిట్టకవి నరసింహాచార్యులు, వై.అనంతలక్ష్మి ల ఆధ్వ ర్యం లో, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మౌనిక, లావణ్య, రజని, ఉమాదేవి, శ్రీవాణి, రాధ, సుశీల, బాల శంకర్, సాయికుమార్ తదితరుల పర్యవేక్షణలో,నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆద్యంతం ఆకట్టుకుంది. కార్యక్రమానికి సందీప్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, సందీప్ విద్యాసంస్థ ల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ సిబ్బంది,ఉపాధ్యాయేతర సిబ్బంది, సైన్స్ ఎగ్జిబిషన్ ను తిలకించేందుకు ఆయా రంగాల ప్రముఖులు, విద్యార్థి నీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు.

# లాభా పేక్ష లేకుండా, సేవా భావంతో వైద్య సేవలు: డాక్టర్ ఎస్ కే నాగూర్





చీరాల, ఫిబ్రవరి 26, ప్రజాపాలన : లాభాపేక్ష లేకుండా, సేవా భావం తో, అత్యాధునిక పరికరాలతో, ఆధునిక వైద్యా న్ని అతి తక్కువ ఫీజుల తో, పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలకు, అందిం చడమే లక్ష్యంగా, చీరాల లో పీపుల్స్ ట్రామా అండ్ మల్టీస్పె షాలిటీ హాస్పిటల్ ప్రారం భించామ న్నా రు. బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం వారి సౌజన్యం తో, వేటపాలెం మండలం, రామన్న పేట పంచాయితీ, రామన్నపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథ మిక పాఠశాల ఆవరణలో, వేట పాలెం జడ్పీటీసీ బండ్ల తిరుమలా దేవి, విద్యా కమిటీ చైర్మన్ గుత్తి దేవ కి నందనరావు ల సంయుక్త ఆధ్వ ర్యంలో, నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంపులో, పీపుల్స్ ట్రా మా అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పి టల్ వైద్య బృందం ఉచిత వైద్య సేవలు అందించారు.ఈ సందర్భం గా హాస్పిటల్ ప్రతినిధి డాక్టర్ నాగూర్ బాబు మాట్లాడుతూ, విజయవాడ, హైద రాబాదు, గుంటూరు వంటి దూరప్రాంతాలు వెళ్లాల్సిన అవసరం లేకుండా,అన్ని విభాగాలలో అత్యంత నిష్ణా తులైన వైద్యులచే, వైద్య సేవలు అందిస్తున్నా మని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాల ని కోరారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభిం చింది. నెక్స్ట్ జనరే షన్ ఆఫ్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సేవాసంస్థ వారు,తెనాలి కిమ్స్ అల్టి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్,చీరాల పీపుల్స్ ట్రామా మల్టీ సూపర్ స్పెషా లిటీ హాస్పిటల్ ల సహాయ సహకారాలతో, నిర్వహించిన వైద్య శిబిరాన్ని వేటపాలెం ఎంఈఓ. సుబ్బయ్య ప్రారంభించారు. వైద్య శిబిరంలో ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ ఎస్కె నాగూర్ బాబుతో పాటు,ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ సిహెచ్ కార్తీక్, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ సాంబశివరావు, కంటి వైద్య నిపుణులు డాక్టర్ నాగరాజు తదితర వైద్యుల బృందం,ఉచిత వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరానికి 240 మంది హాజరు కాగా, వారిలో కళ్ళజోళ్ళు 83 మందికి, కంటి ఆపరేషన్ 10 మందికి అవసర మని నిర్ధారించారు. ఉచితంగా మందులు పం పిణీ చేశారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం కర్ణ వీరప్రసాద్, కోడె రంగారావు, గాంధీజీ, స్కూల్ కమిటీ చైర్మన్ గుత్తి దేవకి నందన్ రావు లు మెడికల్ క్యాంపుకి సహాయ సహకారాలు అందించారు. వేటపాలెం ఎంఈఓ. సుబ్బయ్య , జెడ్పిటిసి బండ్ల తిరుమలా దేవి, బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం, దేవల మనోబ్రహ్మ దేవాంగ సంక్షేమ సంఘ పెద్దలు సత్రం మల్లేశ్వరరావు, గుత్తి విశ్వేశ్వర రావు, కర్ణ లక్ష్మణరావు, బట్ట వోహన రావు, కుర్మా రాహుల్, బండ్ల బాబు, యారాసు అరుణ్ బాబు, బండ్ల శరత్ బాబు, బూసం శ్రీనివాసరావు, మాచర్ల బ్రహ్మం, గుంటూరు బ్రహ్మం, చల్లా విజయ్, వార్డు మెంబర్ బులసల రామలక్ష్మి, బండ్ల విజయ, గుమ్మడి సుశీల తదితరులు పాల్గొన్నారు.

## రైతుల మోముల్లో ఆనందం చూడటమే లక్ష్యం: వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి



చీరాల, ఫిబ్రవరి 26, ప్రజాపాలన : రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా,రైతుల మోముల్లో ఆనందం చూడటమే లక్ష్యంగా, వైసిపి ప్రభుత్వం, చీరా ల ఎమ్మెల్యే కరణంబలరామ్, వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ లు కృషి చేస్తున్నారని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు. చీరాల మండలంలో కీర్తివారిపాలెం సమీపంలో నూజివీడు సీడ్స్ కంపెనీ వారు, మొక్కజొన్న పైరు దిగుబడిపై అవగాహన సదస్సు నిర్వహించారు. “విన్నర్” అనే కొత్త రకం విత్తనాలను రైతులు సాగు చేయగా, ప్రస్తుతం ఆశా జనకంగా అధికంగా పంట దిగుబడి వచ్చేలా కోత దశ లో ఉన్నాయి. ఈ సందర్భంగా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ, రైతులకు ఉపయోగ కరంగా ఉంటే, అటువంటి కంపెనీల వారిని ప్రోత్సహిస్తామన్నారు. రైతుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ విత్తనం బాగాఉందని,మంచి దిగుబడి కూడా వస్తుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు.గతంలో కత్తెర పురుగు వల్ల భయపడిన రైతులు సాగు చేయట్లేదని, ఈ కొత్త రకం విత్తనం అన్ని తెగుళ్లను, కత్తెరపురుగుల వంటి వాటిని సైతం తట్టుకోగలదని, నిరూపణ అయిందని, రైతులు ఆనందం వ్యక్తం చేశారు. అధిక దిగుబడి ఉంది కనుక రైతులకు మంచి లాభాలు వస్తాయని తెలియజేశారు. 25 ఎకరాలు సాగుచేసిన కన్నీటి శ్రీనివాస రావు అనే రైతు ను సన్మానం చేశారు.కార్యక్రమంలో చీరాల వ్యవసాయసలహామండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, కంపెనీ రీజనల్ మేనేజర్ భాస్కర్, రైతులు పాల్గొన్నారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన


సంపాదకీయం

సోమవారం 27, ఫిబ్రవరి 2023

## అరచేతిని అడ్డుపెట్టి చైనా పురోగమనాన్ని అడ్డుకోగలరా ?

అరచేతిని అడ్డుపెట్టి సూర్య కాంతిని ఆపగలమని అనుకొనే వారు బుర్ర తక్కువ కాదు... అసలు బుర్ర లేని వారు. నా కోడి కూయకపోతే ఎలా తెల్లవారుతుందో చూస్తా అన్నాడట వెనుకటికెవడో. ఇప్పుడు సరిగ్గా అమెరికా కూడా ఇదే స్థితిలో ఉంది. జపాన్ మీద అణుబాంబును వేసి తనకు లొంగకపోతే మీకూ ఇదే గతి అని బెదిరించిన అమెరికాకు మా దగ్గర కూడా ఉంది చూడమంటూ నాలుగేళ్లలోనే చూపిన సోవియట్ నేత స్టాలిన్ సంగతి తెలిసిందే. ఇప్పుడు టెక్నాలజీ యుద్ధం నడుస్తోంది. మేము, మా మిత్ర దేశాలు మీకు అవసరమైన చిప్స్‌ను అందించకపోతే మీరెలా ముందుకు పోతారో చూస్తాం అని అమెరికన్లు విసిరిన సవాలును తాడిని తన్నేవాడుంటే వాడి తలదన్నేవాడుంటాడన్నట్లుగా చైనా స్వీకరించింది. శాస్త్ర–సాంకేతిక రంగాల్లో స్వావలంబన సాధించేందుకు కావలసిన చర్యలన్నింటినీ చేపట్టాలని చైనా అధినేత సీ జిన్‌పింగ్ ఒక ఉన్నత స్థాయి సమావేశంలో కర్తవ్య నిర్దేశం చేశారు. జనవరి 31న కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సమావేశంలో దీని గురించి చర్చించారు. నెల రోజులు కూడా గడవక ముందే ఫిబ్రవరి 21న పొలిట్ బ్యూరో పూర్తిగా ఈ అంశం గురించే చర్చించి అమెరికా విసిరిన సవాలును అధిగమించేందుకు దిశానిర్దేశం చేసిందంటే దానికి ఉన్న ప్రాధాన్యతను అర్థం చేసుకోవచ్చు. అమెరికా ఎంతకు తెగించిందంటే ఒకవేళ చైనా గనుక తైవాన్ విలీనాన్ని బలవంతంగా అమలు చేస్తే అక్కడ ఉన్న చిప్స్ ఫ్యాక్టరీలన్నింటినీ పేల్చివేస్తామని హూంకరించింది. ప్రస్తుతం అధునాతన మైక్రో చిప్స్ తయారీలో చైనా లోని కంపెనీలు తిరుగులేని ఆధిక్యతలో ఉన్నాయి. దేశీయంగా చైనాలో పరిశ్రమను అభివృద్ధి చేస్తున్నప్పటికీ చిప్స్ రూపకల్పన ఒక ఎత్తైతే వాటి తయారీకి అవసరమైన ఆధునిక యంత్ర పరికరాల తయారీ, పరిజ్ఞానంలో పశ్చిమ దేశాలు, జపాన్‌దే పైచేయి. తైవాన్, దక్షిణ కొరియా, జపాన్, అమెరికాల నుంచి ఎక్కువ భాగం చైనా దిగుమతి చేసుకుంటున్నది. ఇదే సరఫరా గొలుసు కొనసాగితే త్వరలోనే చైనా ఆర్థికంగా అగ్రగామిగా, మిలిటరీ రీత్యా మరింత పటిష్టంగా మారితే తన స్థానానికి ఎసరు వస్తుందని అమెరికా ఆందోళన చెందుతోంది. 2018లో డోనాల్డ్ ట్రంప్ వాణిజ్య పోరు పేరుతో సాగించిన ప్రచ్ఛన్న యుద్ధంలో శాస్త్ర–సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, చైనాకు అవసరమైన విడి భాగాల ఎగుమతులను అడ్డుకోవటం కూడా ఒకటి. జో బైడెన్ ఏలుబడిలో అది మరొక రూపం తీసుకుంది. తమతో పాటు ఏ దేశం కూడా చిప్స్ సాంకేతిక పరిజ్ఞానం, వాటి ఎగుమతి, తయారు చేసే యంత్రాలను చైనాకు ఇవ్వకూడదని ఇతర దేశాల మీద అమెరికా ఒత్తిడి తెస్తోంది. అలా చేస్తే విస్తారమైన చైనా మార్కెట్‌ను కోల్పోతే తమ కార్పొరేట్ల ప్రయోజనాలకు దెబ్బ అని ఒక వైపు చెబుతూనే సదరు దేశాలు అమెరికా ఒత్తిడికి లొంగుతున్నాయి. ఏడాది క్రితం బ్రిటన్ లోని అతి పెద్ద చిప్స్ తయారీ కంపెనీ న్యూపోర్ట్ వాఫర్‌లో 86 శాతం వాటాలను చైనా సంస్థ వింగ్‌టెక్‌కు విక్రయించేందుకు ఒప్పందం కుదిరింది. రెండుసార్లు భద్రతాపరమైన అంశాలపై సమీక్ష తరువాతే ఇదంతా జరిగింది. అలాంటి ఈ ఒప్పందం తమ దేశ భద్రతకు ముప్పు అంటూ బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ఇటీవల దాన్ని రద్దు చేశాడు. ఇలాంటి పరిస్థితి ఏదో ఒక నాడు ఎదురు కానుందనే ముందు చూపుతో చైనా ఇటీవలి కాలంలో శాస్త్ర–పరిశోధనా రంగంలో పెద్ద మొత్తం ఖర్చు చేస్తున్నది. స్టాటిస్టా వెల్లడించిన సమాచారం ప్రకారం 2022లో అమెరికా 679 బిలియన్ డాలర్లు కేటాయిస్తే చైనా 551, జపాన్ 182 బిలియన్ డాలర్లు కాగా ఏడవ స్థానంలో ఉన్న మన దేశం 65 బిలియన్ డాలర్లని పేర్కొన్నది. ఈ లెక్కన త్వరలో అమెరికాను వెనక్కు నెట్టేసి చైనా ముందుకు పోనుంది. పిండి కొద్దీ రొట్టె అన్నట్లు ఖర్చును బట్టే ఫలితాలు కూడా ఉంటాయి. మన పరిశోధనలు మాత్రం ఆవు పేడ, మూత్రంలో బంగారాన్ని కనుగొనటం చుట్టూ తిరుగుతున్నాయి. 2012లో చైనాలో 49 వేల హైటెక్ కంపెనీలు ఉంటే 2021 నాటికి మూడు లక్షల 30 వేలకు పెరిగాయి. ప్రపంచంలో పరిశోధనకు పెద్ద మొత్తాలలో ఖర్చు చేస్తున్న అగ్రశ్రేణి రెండున్నరవేల కంపెనీలలో చైనావి 680 ఉన్నాయి. కరోనా, అమెరికా వాణిజ్య పోరు వల్ల చైనా కొన్ని ఇబ్బందులను ఎదుర్కొన్నది. రానున్న మూడు దశాబ్దాల్లో కొన్ని ఇబ్బందులు వచ్చినప్పటికీ అధునిక దేశంగా మారనున్నదని చైనా డైలీ పేర్కొన్నది. ఇప్పటి వరకు ప్రపంచ వినియోగదారులకు సరుకులు అందించిన దేశంగా ఉన్నది కాస్తా అదే ఒక ప్రధాన వినియోగదారుగా మారనున్నది. అందుకు అవసరమైన వస్తూత్పత్తికి పథకాలు వేస్తున్నది. కమ్యూనిస్టు చైనాకు ఇబ్బందులు, సవాళ్లు, వాటిని అధిగమించటం కొత్తేమీ కాదు. సాంకేతిక పరిజ్ఞానాన్నే కాదు, పెట్టుబడులను కూడా రాకుండా అడ్డుకున్న పశ్చిమ దేశాల కుట్రలను ఎదిరించి తాను ఎంచుకున్న మార్గంలో పురోగమించటంలో మరొక దేశానికి పోటీ కాదు, పోటీ లేదు. అణుబాంబు పథకం నుంచి సోవియట్ అర్థాంతరంగా తప్పుకున్నప్పటికీ తొలి పది సంవత్సరాల్లోనే అణుబాంబును రూపొందించింది. అంతరిక్ష రంగంలో పరిశోధనలకు సోవియట్, తరువాత రష్యా మనకు అందించిన మేరకు కూడా చైనాకు ఇవ్వలేదు. అమెరికా సంగతి చెప్పనవసరం లేదు. అయినా చంద్రుడు, అంగారకుడి మీదకు చైనా సొంతంగా నౌకలను పంపటంతో పాటు అంతరిక్ష కేంద్రం నిర్మాణం కూడా చేస్తున్నది. కృత్రిమ మేథలో సవాలు విసురుతున్నది. అందువలన కుక్క కాటుకు చెప్పు దెబ్బ మాదిరి ఇప్పుడు టెక్ వార్‌లో అమెరికా దాని మిత్ర దేశాల కుట్రలను అధిగమించి స్వావలంబన సాధించనుందనటంలో ఎలాంటి సందేహం లేదు.

# నేడున్నది హిందూత్వ జాతీయవాదం




ప్రముఖ జర్నలిస్టు, రామన్ మెగసెసే అవార్డు గ్రహీత పాలగుమ్మి సాయినాథ్. తాజా రచన "ద లాస్ట్ హీరోస్: ఫుట్ సోల్జర్స్ ఆఫ్ ఇండియన్ ఫ్రీడమ్"...పరాయి పాలన నుంచి భారతదేశ విముక్తి కోసం పోరాడిన సాధారణ ప్రజల అసాధారణ జ్ఞాపకాల గుచ్ఛమని చెప్పవచ్చు. వీరి త్యాగాలు చరిత్ర పుస్తకాల్లో ఎక్కడా నమోదు కాలేదు. వారి వాస్తవ గాథలు చెప్పుకోడానికి చోటు కల్పించడం ద్వారా ఈ పుస్తకం ఆ లోటును భర్తీ చేస్తుంది. రానున్న ఐదేళ్లలో తమ అనుభవాలను చెప్పేందుకు ఒక్క స్వాతంత్ర్య సమరయోధుడు కూడా సజీవంగా ఉండడని "పీపుల్స్ ఆర్కైవ్ ఆఫ్ రూరల్ ఇండియా" (పరి) వ్యవస్థాపక సంపాదకుడైన సాయినాథ్ చెప్పారు. భావజాలాలు, నాయకత్వాలలో ఉండే వైరుధ్యాలు, అణగారిన వర్గాల ప్రజలపై బ్రిటిష్ వారు సాగించిన దారుణ అకృత్యాలు, స్వాతంత్ర్యోద్యమానికి ఆదివాసీలు, దళితులు అందించిన సేవలను సాయినాథ్ తన రచనలో నమోదు చేశారు. "ఈ గాథలు వివిధ ప్రాంతాలు, సంస్కృతులు, నేపథ్యాలకు చెందినవి. స్వాతంత్ర్యం సాధించాలనే తపన, వాంఛ ఎంత ప్రగాఢంగా వుందనేది ఈ వాస్తవ గాథలు తెలియజేస్తాయ"ని భగత్ సింగ్ మేనల్లుడైన ప్రొఫెసర్ జగ్మోహన్ తన ముందుమాటలో పేర్కొన్నారు. ఈ పుస్తక రచనకు సంబంధించి పి.సాయినాథ్ "ఫ్రంట్‌లైన్"తో పంచుకున్న పలు స్ఫూర్తిదాయక అంశాలు...

భారతదేశ వ్యవసాయ రంగ సంక్షోభం గురించి పత్రికల్లో కథనాలు రాయడానికి ముందు నుంచి...అంటే విద్యార్థిగా, వృత్తిపరమైన బాధ్యతల్లో వున్నప్పటి నుండి కూడా భారత స్వాతంత్ర్యోద్యమం పట్ల మీకు ఆసక్తి వుంది. అయితే పుస్తకంగా తీసుకురావాలని ఇప్పుడు ఎందుకు నిర్ణయించుకున్నారు ?

నేను "ద టైమ్స్ ఆఫ్ ఇండియా"లో 1997లో "ఫర్గాటెన్ ఫ్రీడమ్స్" శీర్షికతో వరుస కథనాలు రాసేటప్పుడు ఇది మొదలైంది. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారీ తిరుగుబాట్లు జరిగిన ఐదు గ్రామాలను సందర్శించిన తరువాతే నేను ఆ వ్యాసాలు రాశాను. 2002లో "ద హిందూ" లో వరుస కథనాల ద్వారా వ్యక్తుల వాస్తవ గాథలను రాయడం మొదలు పెట్టాను. అప్పుడు, వాటిని గ్రంథస్థం చేయాలనే ఆలోచనకు వచ్చింది. అయితే, వ్యవసాయ సంక్షోభం స్వాతంత్ర్య సమరయోధులపై చేస్తున్న పనికి అంతరాయం కలిగించింది. కాబట్టి దానితోపాటే పరిశోధనైతే చేశాను. వ్యవసాయ సంక్షోభం మరింత దారుణంగా పెరిగిపోతుండడంతో ఆ కథనాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాల్సి వచ్చింది. మా తాతయ్య (మాజీ రాష్ట్రపతి వి.వి.గిరి) గురించి మా అమ్మతో పాటు అనేక మంది చెప్పిన కథల్ని, జైలు జీవితం గడిపిన ఇతర కుటుంబ సభ్యులు చెప్పిన కథలను వింటూ పెరిగాను. మా తాతయ్యను కలవడానికి వచ్చే విభిన్న సామాజిక వర్గాలు, నేపథ్యాలకు చెందిన వారిని నేను గమనించేవాడ్ని. ఇలాంటి ప్రజలే మనకు స్వాతంత్ర్యం సాధించిపెట్టారని (వారు వెళ్ళిపోయిన తరువాత) ఆయన నాకు చెప్పేవారు. ఇంత అత్యవసరంగా 2022 లోనే (2022 నవంబర్ 30న పుస్తకావిష్కరణ జరిగింది) ఈ పుస్తకం తీసుకు రావడానికి ఒక కారణముంది. సెప్టెంబర్ 2021 నుండి ఈ పుస్తకంలో పేర్కొన్నవారిలో ఏడుగురు మరణించారు. అందువల్ల... ఎట్టి పరిస్థితుల్లోనూ 2022లో ఈ పుస్తకం రావాలి. ఈ పుస్తకంలో కనిపించే అనేకమంది తమ వాస్తవ గాథల్ని చూసుకోవాలనుకున్నారు. వారి కోసం నేను ఆ పని చేయాలి అనే పట్టుదల నాలో ఏర్పడింది.

మీరు వ్యవసాయ సంక్షోభానికి సంబంధించిన కథనాలు రాసినప్పుడు... ఆ ప్రాంతాలలో స్వాతంత్ర్యం కోసం పోరాడిన వ్యవసాయ రంగానికి చెందిన వారి గురించి తెలుసుకునేవారా ?

దేశంలో ప్రధానమైన తిరుగుబాట్లు జరిగిన ప్రాంతాల్లో, స్వాతంత్ర్యోద్యమంలో భాగస్వాములైన వారి కోసం నేను గాలించాను. అంతేకాకుండా, అప్పటికే దశాబ్దానికి పైగా ఒక గ్రామీణ రిపోర్టర్‌గా పని చేస్తున్నాను. గ్రామీణ ప్రాంతాల్లో జర్నలిస్టులతో పాటు ఇతర పరిచయాలు కూడా ఉన్నాయి. '1857 తిరుగుబాటు' వ్యవసాయ సంక్షోభం కారణంగానే ఉత్పన్నమైంది. ఒక చరిత్ర విద్యార్థిగా నాకున్న నేపథ్యం ఈ విషయంలో మెరుగైన దృష్టికోణం కలిగివుండడానికి తోడ్పడింది. నాకు భూమి సంబంధాలు, భూస్వాములు–రైతుల మధ్య ఉండే సంబంధాల గురించి కొంతవరకు తెలుసు. ఈ పుస్తకంలో పేర్కొన్న ప్రతీ ఒక్క పాత్రా గ్రామాల నుంచి ఉద్భవించినవే.

ఈ పుస్తకం ఎందుకు రాశారు ? మీ లక్ష్యం ఏమిటి ?

అందులోని వ్యక్తుల కోసమే ఈ పుస్తకం రాశాను. 1947 తరువాత పుట్టిన మా లాంటి తరానికి, మా జీవితాల్ని సరైన రీతిలో రూపుదిద్దుకోవడానికి వారి గాథలు అవసరం. మేము ఎక్కడి నుండి వచ్చామో మాకు తెలియకపోతే, మేమెక్కడికి వెళున్నామో కూడా మాకు తెలియదు. 17-25 సంవత్సరాల మధ్య వయస్కులు ఎక్కువగా చదువుతారనే విషయం ఇంతకు ముందు నా పుస్తకం ద్వారా తెలిసింది. అందుకే "ద లాస్ట్ హీరోస్"ను వారిని దృష్టిలో వుంచుకొనే రాశాను. సిద్ధాంతాల పట్ల యువతకు అంతగా ఆసక్తి లేకపోయినా స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర, వారి కథలు, ఘటనలు అన్నీ వారిని తప్పకుండా ఆకట్టుకుంటాయి.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ అనే ప్రభుత్వ వెబ్‌సైట్ ఒకటి ఉంది. ఇందులో ఒక్క ఫోటో గానీ, వీడియో గానీ ఇప్పుడు మన మధ్య వున్న ఒక్క స్వాతంత్ర్య సమరయోధుని గురించిన సమాచారం ఇవ్వకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. అందులో నరేంద్ర మోడీ ఫోటోలు, వీడియోలు ఉంటాయి. మోడీని ఒక స్వాతంత్ర్య సమరయోధునిగా భావించుకుంటున్నందుకు ఒక టీనేజ్ పిల్లవాడ్ని క్షమిస్తాం. కానీ, దీనిని విశ్వసించే ప్రజానీకం కూడా ఉన్నారు. బ్రిటీష్ వలసవాదం గురించి, అది మనకు ఏం చేసిందనే విషయం గురించి ఒక్క పేరా కూడా ఆ వెబ్‌సైట్‌లో లేకపోవడం నన్నెంతో బాధించింది. అది తెలియకుండా స్వాతంత్ర్య పోరాటం, స్వాతంత్ర్యం గురించి ఏం తెలుసుకుంటారు ?

సామాన్య ప్రజల పోరాటాలు, త్యాగాల నుంచే స్వాతంత్ర్యం సిద్ధించింది గానీ, ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలలో చదువుకొని తిరిగి వచ్చిన వారి వల్ల కాదనే విషయాన్ని రుజువు చేయడమే నా లక్ష్యం. బ్రిటీష్ వారు ఉదార స్వభావంతో వ్యవహరించడం వల్ల స్వాతంత్ర్యం రాలేదనే విషయాన్ని కూడా తెలియజేయాలనుకున్నాను. స్వాతంత్ర్య పోరాటం కేవలం ఉత్తర భారతదేశానికి మాత్రమే పరిమితమైంది కాదు. దేశంలోని అన్ని ప్రాంతాల వారి భాగస్వామ్యంతో జరిగిందనే విషయాన్ని ప్రజలు తెలుసుకోవాలని నేను కోరుకుంటున్నాను.

స్వతంత్రం వచ్చిన 75 సంవత్సరాల తరువాత కూడా నేటికీ పేదరికంలో ఉన్నాం. నాడు స్వాతంత్ర్య పోరాట సమయంలో ఇచ్చిన 'భూమి, భుక్తి, విముక్తి' పిలుపుకు నేటికీ ప్రాసంగికత వుంది. దీని గురించి మీరేమంటారు ?

బ్రిటీష్ వలసవాద కాలంలో వచ్చిన 31 కరువుకాటకాల వల్ల మరణాల రేటు ఎక్కువగా వుండేది. 16 కోట్ల నుంచి 16.8 కోట్ల మంది దాకా చనిపోయారన్న విషయం నేటి తరం వారికి తెలియదు. అదే ఏదైనా యూరోపియన్ దేశంలో ఆ మరణాల్లో ఒక్క శాతం సంభవించినా గగ్గోలు పెట్టేవారు. దానిని "మారణహోమం" అనేవారు. రెండు వందల సంవత్సరాల బ్రిటీష్ వలసవాదం భారతదేశంలో 44.6 ట్రిలియన్ డాలర్లు లూటీ చేసిందని ప్రముఖ ఆర్థికవేత్త ఉత్సా పట్నాయక్ అంచనా వేశారు.

మన దేశాభివృద్ధికి సంబంధించిన సమస్యలు ఎక్కడి నుండి వస్తున్నాయో దీనినిబట్టి మీకు అర్థమై ఉండాలి. బ్రిటీష్ పాలనా కాలం నాటి సమస్యలు నేటికీ వెన్నాడుతున్నాయి. ఫోర్బ్స్ జాబితా లోని బిలియనీర్లలో భారతీయులు ఉన్నత స్థానాన్ని ఆక్రమించారు. మనం ఎన్నడూ చూడని విధంగా, 1920 నుంచి ఆశ్చర్యకరమైన రీతిలో అసమానతలు పెరిగిపోతున్నాయి. గ్రామీణ పేదల సమస్యలు ఇంకా సమస్యలుగానే మిగిలి ఉన్నాయి. భయానకమైన వాతావరణ మార్పుల కారణంగా అవి మరింత సంక్లిష్టంగా మారుతున్నాయి.

మీ పుస్తకంలో పేర్కొన్న అనేక పాత్రధారుల జీవితాల్లో మహాత్మా గాంధీ, బి.ఆర్. అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్ లకు ఎంతో ప్రాధాన్యత వుంది. వారు తమ నాయకులను కలిసినప్పటి సంగతులు చెప్తారా ?

ఈ పుస్తక రచన సాగినంత కాలం నేను గమనించింది ఏమంటే, పోరాట కాలంలో గాంధీ స్థానం చాలా ప్రత్యేకంగా ఉండేది. ఉదాహరణకు... థేలూ, లోఖీ మహతోలు గాంధీ, నేతాజీతో పాటు వారి స్థానిక ప్రాంతాలకు చెందిన చంబల్ బందిపోట్లకు వారు అంకితమయ్యారు. ఈ ముగ్గురిని ఆరాధించడంలో వారు ఎలాంటి వైరుధ్యాలను చూడలేదు.

మనుషుల్లో మంచిని మాత్రమే చూడాలని ప్రజలను కోరే మానవతా మూర్తి గాంధీజీ అని భావించే థేలూ, లోఖీలు దానినే అనుసరించారు. అదే సమయంలో వారు పోలీస్ స్టేషన్లపై దాడికి పథకాలను కూడా రచించారు. "నేను గాంధీ, అంబేద్కర్ లలో ఒకర్ని ఎంపిక చేసుకోవాలా? గాంధీ, అంబేద్కర్ లలో నాకు ఏది ఇష్టమైతే దాన్నే అనుసరిస్తానని" శోభారామ్ తన కథలో చెప్పారు.

"పీపుల్స్ ఆర్కైవ్ ఆఫ్ రూరల్ ఇండియా", "అఖిల భారత కిసాన్ సభ" లు మహారాష్ట్ర లోని సంగ్లీలో తుఫాన్ సేన, ప్రతిసర్కార్ నేతలకు సన్మాన కార్యక్రమ నిర్వహణ నన్ను ఎంతగానో కదిలించివేసిన ఘటనల్లో ఒకటి. అప్పుడు ఈ గ్రూపులు గాంధీని వదలి వెళ్ళిపోయాయి. వారిని సన్మానించడానికి నేను, గాంధీజీ మనవడైన గోపాలకృష్ణ గాంధీని తీసుకొని వెళ్ళాను. తుఫాన్ సేన నాయకుడైన కెప్టెన్ భావ్... గోపాలకృష్ణ గాంధీని గట్టిగా కౌగలించుకుని ఏడ్చాడు. గాంధీని విభేదించడం అంటే అయన్ను ద్వేషించడం అనే అర్థం కాదని వారు మాతో చెప్పారు. నా పుస్తకంలోని పాత్రధారులలో చాలామంది (అందరూ కాదు) రాజకీయంగా వామపక్షవాదులు. ఆదర్శంలో, నైతికతలో గాంధేయవాదులు.

స్వాతంత్ర్య పోరాటంలో సహాయక పాత్ర పోషించిన సాలిహాన్, పురూలియాకు చెందిన భాబాని మహతో లాంటి మహిళల్ని మీ పుస్తకంలో పేర్కొనడం ద్వారా 'స్వాతంత్ర్య సమరయోధుడు' నిర్వచనాన్ని ప్రశ్నించారు గదా మీరు ?

స్వాతంత్ర్య సమరయోధుని గుర్తించడమెలా అనే భావనను "ద లాస్ట్ హీరోస్" రచన సవాల్ చేస్తుంది. దానిలో వంట చేసేవారు, ఇంటిపనివారు, కొరియర్లు, రైతులు, కార్మికులు అందరూ ఉంటారు. ఈ సాధారణ ప్రజలకు మనం గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉంది. పోరాటాన్ని ముందుకు నడిపించిన వారిలో మహిళలు కూడా ఉన్నారనే విషయాన్ని మనం తెలియజేయాలి. పోరాటంలో భాగస్వామ్యానికి పనికిమాలిన నిర్వచనాలిచ్చి, మహిళల్ని దాని నుండి మినహాయించారు.

నిర్బంధంలో ఉన్న విప్లవకారులకు వార్తలను చేరవేయడానికి చెక్కపెట్టెను ఉపయోగించి అర్థరాత్రి నది దాటిన హౌసా బాయి గురించి ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. "ద స్వతంత్ర సైనిక్ సమ్మాన్ పెన్షన్ స్కీమ్" "వితంతువు" గురించి మాట్లాడుతుంది. స్వాతంత్ర్య సమరయోధుడు అంటే ఎప్పటికీ పురుషుడే అని వారు భావిస్తున్నారు. కానీ ఆ యోధుల్లో మహిళలను చేర్చడం అత్యంత సముచితమని నేను భావించాను.

స్వాతంత్ర్యోద్యమం గురించి వ్యాఖ్యానించేటప్పుడు ఏదైనా మార్పు గమనించారా ?

నేడు మీరు చూస్తున్న జాతీయవాదం వాస్తవానికి హిందూ జాతీయవాదం. గాంధీ, మండేలాలు ఇలాగే ఉన్నారా? ఇది మతోన్మాద దేశభక్తి. దురభిమానపూరిత దేశభక్తి. హిందూత్వ జాతీయవాదం. నేడు జాతీయవాదాన్ని నిర్వచిస్తూ, ప్రసంగాల్లో దర్పాన్ని ప్రదర్శిస్తున్న వారెవరూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఎలాంటి పాత్రను పోషించలేదు. వారు దేశాన్ని తిరోగమన దిశకు తీసుకుపోతున్నారు.

## అంతర్మథనం

నేనిప్పుడు
ఓ చర్చా వస్తువును
ఎప్పుడూ ఏదో ఒక సాకుతో
నాపై వార్త
నాకోసం కాదు !
నా భావాలతో
పని లేకుండా
పనిలేనోళ్ళు నన్ను
నడి బజారులో నిలిపారు.
నా చుట్టూ ఓ అల్లిక
ఆ అల్లికలో వాళ్ళు ఇమిడి
మిగతా వాళ్ళను ఇరికించే యత్నం.
అందరిలా నేనూ పుట్టాను
నా ఎదుగుదల లో వాళ్ళ ప్రమేయం లేదు
నా పుట్టుక తెలియదు
నా తిండి తిప్పలు ఎరుగరు
అయినా నన్ను వదలరు
దొరక్క పోయినా వల వేసి
పన్నుతారు కుట్రలు!!
నేను నేనే
నా రంగు నా పాలిట శాపం
నాపై విసిరే రాళ్లతో
మానసిక శారీరక సంఘర్షణ!
అయినా నోరు మెదపలేను!!
ప్రేమ నేనెరుగు
తల్లీ బిడ్డా ప్రేమ ఎవడూ నేర్పించక్కర్లే!!
నా భావోద్వేగ సంపద నా సొంతం
ఎవరికి పంచాలో
ఎవరితో పొందాలో ప్రకృతి నేర్పింది
నాకు!!
సంజ్ఞలు నా సంకేతం.
నా సంతోషం
నా హార్మోన్ల ఉత్పత్తి పై
వాడెవడో ఓ కాగితం పై ఓ వ్రాత ప్రతి
జారీ చేస్తే
నేను నా జాతి ని వదిలి
పరజాతి కౌగిల్లో ఒదగాలా?!!
ఆ జాతి కేమో గానీ నాకైతే జలదరింపు.
నన్ను పెంచిన జాతి
నన్నెరుగుజి
నా ఆలంబన ఎరుగు
వాళ్ళతోనే కడ దాకా!
అవసాన దశలో మనస్ఫూర్తిగా
నా మేను సైతం వాళ్ళ కోసమే!!
నన్ను అవసరార్థం వాడుకుని వదిలేసే
వలస జాతి అంటే అసహ్యం నాకు!!
నేను ఆవుని!!

– గిరిప్రసాద్ చెలమల్లు

## లింగంగుంట్ల గ్రామంలోని శ్రీ నిదానంపాటి అమ్మవారి తిరునాళ్లలో పాల్గొన్న ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఫిబ్రవరి 26 (ప్రజాపాలన ప్రతినిధి): లింగంగుంట్ల గ్రామంలో శ్రీ నిదానంపాటి అమ్మవారి తిరునాళ్ళ సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,పొన్నపాటి ఈశ్వర్ రెడ్డి , స్థానికోమ్ము కోటిరెడ్డి ,మోర సాంబిరెడ్డి ,నారాయణ రెడ్డి , మరియు వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనున్నారు.ఎమ్మెల్యే గోపిరెడ్డి కి ఘనంగా సన్మానించిన అమ్మవారి దేవస్థానం కమిటీ వారు తదితరులు పాల్గొన్నారు.

## ఈ ప్రభుత్వానికి సుబాబుల రైతులు గోడు పట్టదా?: వీరంకి వీరాస్వామి



నందిగామ ఫిబ్రవరి 26 ప్రజాపాలన ప్రతినిధి:నియోజకవర్గంలో సుబాబుల్ రైతుల గోడును ఈ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వీరాస్వామిన్ విమర్శించారునమ స్యలను ప్రస్తావిస్తే అధికార పార్టీ వైసీపీ నాయకులు చర్చను పక్కదారి పట్టిస్తున్నారని2019 ఎన్నికల్లో పాదయాత్ర సందర్భంగా టన్నుకు రూ 5 వేలు మద్దత్తు ధర దక్కేలా ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శాస నసభ్యులు జగన్మోహన్ రావు ఉత్తర కుమార ప్రగల బ్బాలు పలికారని వీరాస్వామి ఆరోపించారు.వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉత్సవ విగ్రహాలుగా వ్యవహరిస్తున్నాయనిఇప్పటికైన రాష్ట్రస్థాయిలో సుబా బుల్, జామాయిల్, రైతుల సమస్యలపై సమావేశం ఏర్పాటు చేసి వ్యవసాయ కమిటీ ల ద్వారా కొనుగో లు చేసేలా చూడాలని వీరాస్వామిన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జమ్ముకాశ్మీర్‌లో మరోసారి కాల్పులకు దిగిన ఉగ్రవాదులు




శ్రీనగర్ : జమ్మూకాశ్మీర్ లోని పుల్వామా జిల్లాలో ఉగ్రవాదులు ఆదివారం మరోసారి దాడికి దిగారు. ఓ పౌరుడిని కాల్చి చంపినట్లు పోలీసులు తెలిపారు. మరణించిన వ్యక్తి దక్షిణ కాశ్మీర్ జిల్లాలోని అచన్ ప్రాంతంలోని కాశ్మీర్ పండిట్‌లకు చెందిన సంజయ్ శర్మగా పేర్కొన్నారు. ఓ బ్యాంకులో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న సంజయ్ శర్మను ఆదివారం ఉదయం స్థానిక మార్కెట్ వెళుతుండగా కాల్చిచంపినట్లు తెలిపారు. దీంతో అధికారులు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి ఉగ్రవాదుల కోసం గాలిస్తున్నారు. గత నాలుగు నెలల్లో కాశ్మీరీ పండిట్‌పై జరిగిన మొదటి దాడి కాగా, రెండు రోజుల్లో కాశ్మీరీ స్థానికుడిపై జరిగిన రెండో లక్షిత దాడిగా పోలీసులు తెలిపారు. గతేడాది రాహుల్ భట్ అనే వ్యక్తిని ప్రభుత్వ కార్యాలయంలోనే కాల్చి చంపారు. అనంతరం వరుసగా ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడంతో లోయలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే.

## వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌పై రాళ్ల దాడి..



కర్ణాటక : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా చెన్నై-మైసూరు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ (20607) రైలుపై కర్ణాటకలో దాడి జరిగింది. కృష్ణరాజపురం, బెంగళూరు కంటోన్మెంట్ రైల్వే స్టేషన్‌ల మధ్య శనివారం ఉదయం 10.30 గంటల ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుపై రాళ్ల దాడి చేశారు. ఈ ఘటనలో సీ4 కోచ్ 10, 11, 12, సీ5 కోచ్ 20, 21, 22 కిటికీలు పగిలిపోయాయి. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) సంఘటనా స్థలానికి చేరుకుని దుండుగుల కోసం గాలించారు. ఈ విషయంపై సౌత్ వెస్టర్న్ రైల్వే అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ కుసుమా హరిప్రసాద్ మాట్లాడుతూ దీనిపై రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ కేసు నమోదు చేసిందన్నారు. కదులుతున్న రైళ్లతో సహా పబ్లిక్ ఆస్తులను పాడు చేయడం రైల్వే చట్టంలోని సెక్షన్ 5 ప్రకారం నాన్ బెయిలబుల్ నేరమని తెలిపారు.

## మేఘాలయ, నాగాలాండ్‌లో ముగిసిన ప్రచారం .. నేడు ఎన్నికలు







న్యూఢిల్లీ : ఈ నెల 27న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న మేఘాలయ, నాగాలాండ్‌ల్లో శనివారం సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగిసింది. సోమవారం జరిగే ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. నాగాలాండ్‌లో మొత్తం 60 అసెంబ్లీ స్థానాలు ఉండగా, 59 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఒక స్థానాన్ని బిజెపి ఏకగ్రీవంగా ఇప్పటికే గెలుచుకుంది. 59 స్థానాల్లో నలుగురు మహిళలతో సహా 183 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఎన్నికల సందర్భంగా నాగాలాండ్ సరిహద్దు రాష్ట్రాలు అస్సాం, మణిపూర్, అరుణాచల్‌ప్రదేశ్‌లతో సరిహద్దులను అధికారులు మూసివేశారు. మేఘాలయలోనూ ఎన్నికల ప్రచారం శనివారంతో ముగిసింది. మేఘాలయలో కూడా మొత్తంగా 60 స్థానాలు ఉండగా, సోమవారం ఇక్కడ 59 స్థానాల్లోనే ఎన్నికలు జరుగుతున్నాయి. యుడిపికి చెందిన ఒక అభ్యర్థి ఇటీవల మరణించడంతో ఆ స్థానంలో ఎన్నికను వాయిదా వేశారు. 36 మంది మహిళలతో సహా 369 మంది అభ్యర్థులు సోమవారం జరిగే ఎన్నికల బరిలో ఉన్నారు. ఈ నెల 16న త్రిపుర ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ ఎన్నికల ఫలితాలను మార్చి 2న ప్రకటించనున్నారు. ఈ ఏడాదిలో మొత్తం 9 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండగా, ముందుగా ఈ మూడు రాష్ట్రాలకు ఎన్నికలు జరుగుతున్నాయి.

గ్రాహం స్టెయిన్స్ హత్యను గుర్తు చేసుకుని ఓటు వేయండి – ఓటర్లకు క్రైస్తవ నాయకుల పిలుపు

ఒడిషాలో 1999లో ఆస్ట్రేలియన్ మిషనరీకి చెందిన గ్రాహం స్టెయిన్స్, అతని ఇద్దరు కుమారులను దారుణంగా హత్య చేసిన సంఘటనను గుర్తు చేసుకుని ఓటు వేయాలని నాగాలాండ్ ఓటర్లకు క్రైస్తవ సంఘాల నాయకులు ఇటీవల పిలుపునిచ్చారు. ఒడిషాలో 2008లో క్రిస్టియన్ చర్చ్‌లు, విద్యాసంస్థలపై దాడుల సంఘటనలను కూడా ఓటర్లు గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల గౌహతిలో క్రైస్తవ సంఘాల ఐక్య వేదిక సమావేశంలో నాయకులు నాగాలాండ్, మేఘాలయ ప్రజలకు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాలంలో విద్వేష పూరిత ప్రసంగాలకు, అవమానాలు, వేధింపులకు, హింసాకాండకు క్రైస్తవ మతం లక్ష్యంగా మారిందని విమర్శించారు. ఎస్‌టి జాబితా నుంచి క్రైస్తవ ఆదివాసీలను తొలగించాలని ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ సంస్థ జనజాతి ధర్మ సంస్కృతి సురక్షా మంచా చేస్తున్న డిమాండ్‌పైనా నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.

## పంజాబ్ జైలులో గ్యాంగ్‌వార్..

### సిద్ధూ మూసేవాలా హత్యకేసులోని ఇద్దరు నిందితులు మృతి!



పంజాబ్ లోని గోయింద్వాల్ సాహిబ్ జైలులో ఆదివారం గ్యాంగ్‌వార్ జరిగింది. ఇరువర్గాల ఘర్షణలో దివంగత గాయకుడు సిద్ధూ మూసేవాలా హత్య కేసులో నిందితులు ఇద్దరు మృతి చెందారు. తరన్ తారణ్ జిల్లా గోయింద్వాల్ సాహిబ్ జైలు లో జరిగిన గ్యాంగ్ వార్‌లో ఇద్దరు మృతి చెందారని, మరొకరు గాయపడ్డారని సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గుర్మీత్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. ముగ్గురూ ఒకే వర్గానికి చెందిన వారని తెలిపారు.మృతులను బటాలాకు చెందిన మన్‌దీప్ సింగ్ అలియాస్ తూఫాన్, బుధ్లాడ నివాసి మన్మోహన్ సింగ్ అలియాస్ మోహ్నాగా గుర్తించినట్లు చెప్పారు. ఈ ఘర్షణలో గాయపడ్డ మరో ఖైదీ కేశవ్ అని పేర్కొన్నారు. గాయపడ్డ అతన్ని ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. ఖైదీల మధ్య ఏదో విషయంలో గొడవ జరిగిందని, కొద్దిసేపటికే పరిస్థితి అదుపు తప్పిందన్నారు. కట్టుదిట్టమైన భద్రత ఉన్న జైలులో గ్యాంగ్ వార్ జరిగిన సమయంలో పాత్రలు, ఇనుప రాడ్లు వినియోగించారని పేర్కొన్నారు.'సిద్ధూ మూసేవాలా'గా పేరుపొందిన శుభ్‌దీప్ సింగ్ సిద్ధూ గతేడాది మే 29న మాన్సా జిల్లాలో హత్యకు గురయ్యాడు. ఈ కేసులో మన్‌దీప్ సింగ్, మోహనా, కేశవ్‌ను అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. గతేడాది 29న సిద్ధూ మూసేవాలాపై దుండగులు తుపాకులతో విచక్షణారహితంగా కాల్పులు జరుపడంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు తామే కారణమని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ హత్యకు తామే బాధ్యులమని ప్రకటించింది. సిద్ధూ మూసేవాలా హత్య జరిగిన సమయంలో మన్‌దీప్ తుఫాన్ అక్కడే ఉండగా.. స్టాండ్?బై షూటర్‌గా తీసుకెళ్లారు. సిద్ధూ మూసేవాలాపై కాల్పులు జరిపిన జగ్?రూప్, మన్?ప్రీత్ మన్నూ వెంట ఉన్నాడు. రెక్కీలు నిర్వహిస్తూ ఆ సమాచారాన్ని కెనడాలో ఉన్న గోల్డీ బ్రార్‌కు మన్?ప్రీత్ పంపేవాడు. ఈ మేరకు సిద్ధూ మూసేవాలా హత్యకు అతను ప్రణాళిక వేశాడు. మూసేవాలా హత్య అనంతరం.. మన్?ప్రీత్, మన్మోహన్ ఇద్దరూ అండర్?గ్రౌండ్‌కు వెళ్లిపోయారు. లూధియానాకు చెందిన సందీప్ అనే వ్యక్తి వీరిద్దరికీ ఆశ్రయం ఇచ్చాడు. ఆ తర్వాత సందీప్ పోలీసులకు పట్టుబడ్డాడు. ఆ తర్వాత మన్?ప్రీత్, మన్మోహన్ సైతం పోలీసులకు చిక్కారు.

## ఇండిగో విమానాన్ని ఢీకొన్న పక్షి.. అహ్మదాబాద్‌కు మళ్లింపు




అహ్మదాబాద్: ఇండిగో విమానాన్ని ఒక పక్షి ఢీకొట్టింది. దీంతో ఆ విమానాన్ని దారి మళ్లించారు. గుజరాత్ రాష్ట్రంలో ఈ సంఘటన జరిగింది. ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు చెందిన 6%జు%-646 విమానం ఆదివారం సూరత్ నుంచి ఢిల్లీకి బయలుదేరింది. అయితే సూరత్ విమానాశ్రయంలో టేకాఫ్ అయిన కొన్ని నిమిషాల్లోనే ఆ విమానాన్ని ఒక పక్షి ఢీకొట్టింది. దీంతో ఇండిగో విమానాన్ని అహ్మదాబాద్‌కు మళ్లించారు. ఆ ఎయిర్‌పోర్ట్‌లో సురక్షితంగా ల్యాండ్ చేశారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఈ విషయాన్ని నిర్ధారించింది. సూరత్ నుంచి ఢిల్లీ వెళ్తున్న ఇండిగో విమానాన్ని పక్షి ఢీకొన్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో ఆ విమానాన్ని అహ్మదాబాద్‌కు మళ్లించి సురక్షితంగా ల్యాండ్ చేసినట్లు వెల్లడించింది.కాగా, గత వారం ఢిల్లీ నుంచి ఒడిశాలోని డియోగర్‌కు బయలుదేరిన ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో ఆ విమానాన్ని లక్నో విమానాశ్రయానికి మళ్లించారు. అయితే బాంబు బెదిరింపు ఫోన్‌కాల్ ఫేక్ అని తేలింది.మరోవైపు ఇండిగో, గో ఫస్ట్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన సుమారు 50 విమానాలు గ్రౌండ్ అయ్యాయి. విమానాల ఇంజిన్లు, పరికరాల సరఫరా, హార్ట్‌వేర్, సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌కు సంబంధించిన అంతరాయం వల్ల భారత్ ఎయిర్‌లైన్స్‌లకు చెందిన పలు విమానాలు నిలిచిపోయినట్లు అమెరికాకు చెందిన ఏరోస్పేస్ తయారీ సంస్థ ప్రాట్ అండ్ విట్నీ (పీ అండ్ డబ్ల్యూ) ప్రతినిధి తెలిపారు.

## రాహుల్ మరో యాత్ర.. ఈసారి తూర్పు నుంచి పడమరకు కాంగ్రెస్ ప్లాన్

రాయ్‌పూర్: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మరో యాత్ర చేపట్టనున్నారు. ఈసారి తూర్పు నుంచి పడమర వరకు పాదయాత్ర చేయనున్నారు. దీని కోసం ప్లాన్ సిద్ధం చేయాలని పార్టీ నేతలను ఆయన కోరారు. ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో జరిగిన కాంగ్రెస్ ప్లీనరీ సమావేశాలు ఆదివారంతో ముగిశాయి. అయితే ప్లీనరీ సమావేశంలో ప్రసంగించిన రాహుల్ గాంధీ, భారత్ జోడో యాత్ర ద్వారా చేపట్టిన 'తపస్సు'ను ముందుకు తీసుకెళ్లేందుకు కొత్త ప్రణాళికను రూపొందించాలని పార్టీని కోరారు. తనతోపాటు దేశ ప్రజలు అందులో పాల్గొనేలా యాత్రను ఖరారు చేయాలని సూచించారు. కాంగ్రెస్ త్యాగాల పార్టీ అని, ఆ త్యాగం, కృషి కొనసాగాలని ఆకాంక్షించారు. 'దయచేసి మా చెమట, రక్తంతో కూడిన ఒక కార్యక్రమం చేయండి. అప్పుడు దేశం మొత్తం మనతో ఉంటుంది' అని అన్నారు.కాగా, 2024 సాధారణ ఎన్నికలకు సమాయత్తంగా ఈసారి తూర్పు నుంచి పడమర వరకు రాహుల్ గాంధీ యాత్రను కాంగ్రెస్ పార్టీ ప్లాన్ చేస్తున్నది. భారత్ జోడో యాత్ర తరహాలో దీనిని చేపట్టనున్నది. ప్లీనరీ సమావేశాల్లో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఆదివారం తెలిపారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని చెప్పారు. ఈ నేపథ్యంలో ఈసారి తూర్పు నుంచి పడమర వరకు చేపట్టే యాత్ర, భారత్ జోడో యాత్ర కన్నా కాస్త భిన్నంగా ఉండవచ్చని అన్నారు.మరోవైపు అరుణాచల్ ప్రదేశ్‌లోని పాసిఘాట్ నుంచి గుజరాత్‌లోని పోర్‌బందర్ వరకు రాహుల్ గాంధీ యాత్ర కొనసాగేలా రూట్‌ను రూపొందిస్తున్నట్లు జైరాం రమేష్ ఆదివారం తెలిపారు.

## శాంతిభద్రతలకు బీజేపీ అంత్యక్రియలు నిర్వహించింది: అఖిలేష్ యాదవ్



లక్నో: ఉత్తరప్రదేశ్‌లో శాంతిభద్రతలకు బీజేపీ అంత్యక్రియలు నిర్వహించిందని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ విమర్శించారు. దీనికి సంబంధించిన ఒక వీడియో క్లిప్‌ను ట్విట్టర్‌లో ఆదివారం పోస్ట్ చేశారు. బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్‌లో సీఎం యోగి ఆదిత్యనాథ్ పాలనపై ఈ మేరకు మండిపడ్డారు. ఘజియాబాద్ జిల్లాలోని ముస్సోరీ ప్రాంతంలో ఆదివారం ఉదయం ఒక పెళ్లి వేడుక జరిగింది. అయితే డీజే ప్లే చేసిన మ్యూజిక్‌పై వివాదం చెలరేగింది. ఇది కాస్త పెద్ద గొడవగా మారింది. దీంతో ఇరు వర్గాలకు చెందిన కొందరు వ్యక్తులు కర్రలతో కొట్టుకున్నారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు సుమారు 20 మందిపై కేసు నమోదు చేశారు. 9 మందిని అరెస్ట్ చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కాగా, ఉత్తరప్రదేశ్‌లో ప్రధాన ప్రతిపక్ష నేత అయిన అఖిలేష్ యాదవ్, పెళ్లిలో జరిగిన ఈ కొట్లాటకు సంబంధించిన వీడియో క్లిప్‌ను ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. సీఎం యోగి ఆదిత్యనాథ్ పాలనలో రాష్ట్రంలోని శాంతిభద్రతల పరిస్థితిపై ఆయన మండిపడ్డారు. 'యూపీలో శాంతిభద్రతలకు బీజేపీ అంత్యక్రియలు నిర్వహించింది' అని ఎద్దేవా చేశారు. బీఎస్పీ ఎమ్మెల్యే హత్య కేసులో ప్రధాన సాక్షిగా ఉన్న ఉమేశ్ పాల్, ఆయన భద్రతా సిబ్బందిలో ఒకరిని కొందరు దుండగలు శుక్రవారం పట్టపగలు ప్రయాగ్‌రాజ్‌లో కాల్చి చంపారు. దీనిని అసెంబ్లీలో శనివారం ప్రశ్నించిన అఖిలేష్ యాదవ్‌పై సీఎం యోగి ఆదిత్యనాథ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ నేపథ్యంలో అఖిలేష్ యాదవ్ ఈ వీడియో క్లిప్‌తో కౌంటర్ ఇచ్చారు.

## 'ట్విన్ టవర్స్'కు బీటలు!

2002 గుజరాత్ అల్లర్లకు సంబంధించి బీబీసీ ప్రసారం చేసిన డాక్యుమెంటరీ, అనంతరం ఆ మీడియా సంస్థపై ఐటీ దాడులు, అదానీ గ్రూప్ కంపెనీల్లో అవకతవకలు జరిగాయంటూ హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదిక.. వెరసి దేశ రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ అంశాలపై నోరు విప్పాలని కేంద్రంలోని బీజేపీ సర్కారును బీఆర్ఎస్ సహా ప్రతిపక్ష పార్టీలన్నీ డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో గుజరాత్ అల్లర్లు, మోదీ హయాంలో అదానీ సామ్రాజ్యం విస్తరించిన తీరు, బీబీసీపై దాడుల వంటి పలు కీలక అంశాలపై ప్రసిద్ధ రచయిత్రి, బుకర్ ప్రైజ్ గ్రహీత అరుంధతీ రాయ్ ప్రఖ్యాత పత్రిక 'ది గార్డియన్'లో ప్రత్యేక వ్యాసాన్ని రాశారు.ప్రధాని మోదీ, వ్యాపారవేత్త గౌతమ్ అదానీ 'ట్విన్ టవర్స్' లాంటి వారు. ప్రస్తుత ఘటనలు వారికి పెద్ద దెబ్బే. మోదీ, అదానీ ఎదుగుదలకు ఒకరినొకరు సాయం చేసుకున్నారు. ప్రస్తుత పరిణామాలతో వారి బంధంపై నీలినీడలు కమ్ముకున్నాయి. దేశంలో నెలకొన్న హింసాత్మక హిందూ జాతీయవాదాన్ని బడా కార్పొరేట్లు లిఖించారని, ఎట్టకేలకు మోదీ మాడల్ అంటే ఏమిటో అందరికీ తెలుసొచ్చింది.గుజరాత్ మారణకాండకు మోదీనే బాధ్యుడంటూ బీబీసీ చిత్రీకరించిన డాక్యుమెంటరీ, అదానీ గ్రూప్ కంపెనీల్లో ఆర్థిక అవకతవకలు జరిగాయంటూ హిండె న్‌బర్గ్ ఇచ్చిన నివేదిక.. భారత్‌పై జరిగిన దాడిగా ఓ వర్గం భారత మీడియా ప్రసారం చేస్తున్నది. అయితే, అది నిజం కాదు. తాజా ఘటనలతో ఈ ట్విన్ టవర్స్‌కు బీటలు వారాయనే చెప్పాలి. 2003లో 'వైబ్రెంట్ గుజరాత్' పేరిట ఓ పెట్టుబడుల సదస్సు జరిగింది. 'గుజరాత్ నమూనా అభివృద్ధి' అంటూ మోదీ ఇప్పుడు చేసుకుంటున్న ప్రచారానికి అదే మూలం. అయితే, కార్పొరేట్ల డబ్బుతో హింసాత్మక హిందూ జాతీయవాదమనేది రాయడం అప్పుడే మొదలైంది. ఏదైతేనేం, మోదీ మాడల్ ఏమిటో చివరికి తెలిసొచ్చింది.మోదీ, అదానీ మధ్య బంధం ఇప్పటిది కాదు. కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతున్నది. 2002లో గుజరాత్‌లో ముస్లింల ఊచకోత జరగడానికి కొన్ని నెలల ముందే నరేంద్ర మోదీ ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. దాదాపుగా ఇదే సమయం లో మోదీ-అదానీ మధ్య మైత్రీబంధం మరింత పెనవేసుకొన్నది. 2003లో 'వైబ్రెంట్ గుజరాత్' పేరిట ఓ పెట్టుబడుల సదస్సు జరిగింది. 'గుజరాత్ నమూనా అభివృద్ధి' అంటూ మోదీ ఇప్పుడు చేసుకుంటున్న ప్రచారానికి అదే మూలం. అయితే, కార్పొరేట్ల డబ్బు తో హింసాత్మక హిందూ జాతీయవాదమనేది రాయదం అప్పుడే మొదలైంది. ఏదైతేనేం, మోదీ మాడల్ ఏమిటో చివరకు తెలిసొచ్చింది.2014లో మోదీ ప్రధాని అయ్యారు. అదానీ కంపెనీల ఎయిర్‌క్రాఫ్ట్‌లో తిరిగారు. మోదీ తొమ్మిదేండ్ల పాలనలో 800 కోట్ల డాలర్లుగా ఉన్న అదానీ సంపద ఏకంగా 13,700 కోట్ల డాలర్లకు ఎగబాకింది. 2022 ఏడాదిలోనే 7,200 కోట్ల డాలర్ల సంపదను అదానీ అర్జించారు. ప్రపంచంలోని తొమ్మిది మంది కుబేరుల ఆ ఏడాది సంపాదన కంటే ఇది ఎక్కువ. దేశంలోని 30 శాతం పోర్టులు, 23 శాతం ఎయిర్‌పోర్టులు, 30 శాతం గిడ్డంగులు, ప్రైవేట్‌రంగంలో అతిపెద్ద పవర్‌ప్లాంట్ అదానీ గ్రూప్ సొంతం. గుజరాత్ అభివృద్ధి నమూనా ఇలా సాకారమైంది. తొలుత అదానీ విమానాల్లో నరేంద్ర మోదీ ప్రయాణించారు. ప్రస్తుతం, మోదీ విమానాల్లో అదానీ ప్రయాణిస్తున్నారు. (దేశంలోని ప్రధాన విమానాశ్రయాలన్నీ అదానీ గ్రూప్‌నకే కట్టబెట్టడాన్ని ఉద్దేశిస్తూ..) అయితే, ఇప్పుడు ఆ రెండు విమానాల ఇంజిన్‌లో ట్రబుల్ ఏర్పడింది. జాతీయవాదం పేరిట భారత జెండాను ఒంటికి చుట్టుకొన్నంత మాత్రాన వాళ్లిద్దరూ ఆ సమస్య నుంచి బయటపడగలరా? అనేది అనుమానమే. గుజరాత్ అల్లర్లకు సంబంధించి బీబీసీ ప్రసారం చేసిన డాక్యుమెంటరీలో ఎన్నో విషయాలున్నాయి. బాధితులు తమ గోడు చెప్పుకొన్నారు. ఆ డాక్యుమెంటరీలో నేనూ భాగమయ్యా. అయితే, ఈ వీడియోను భారతీయులు వీక్షించకుండా ఆయా లింక్స్‌ను యూ ట్యూబ్, ట్విట్టర్ మాధ్యమాల నుంచి ప్రభుత్వం తొలగించింది. వర్సిటీల్లో స్క్రీనింగ్ ఏర్పాటుచేసిన వారిపై, వీక్షిస్తున్న విద్యార్థులపై దాడులు జరిగాయి. ఇది సరికాదు.ఇక, అదానీ గ్రూప్ కంపెనీల్లో అవకతవకలు జరిగాయని హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదికతో అదానీ వ్యాపార సామ్రాజ్య పునాదులు కదిలిపోయాయి.

# ఆది నుంచి అదే కథ



అదానీ కంపెనీ షేర్లను వారు సృష్టించిన డొల్ల కంపెనీలే కొన్నాయి. షేర్ల విలువను కృత్రిమంగా పెంచాయి. ఇప్పుడు వాటి విలువ పడిపోవడంతో నష్టపోయింది కూడా ఆ కంపెనీయే గనుక. దీంతో జనానికేమి నష్టమని కొందరంటున్నారు. కానీ, అదానీ షేర్ల విలువ పడిపోవడం వెనుక, అతని కంపెనీ ఆస్తులు పెరగడం వెనుక పరోక్షంగా ప్రజాధనం ఏ విధంగా నష్టపోయిందనేదే ఇందులో అసలు కిటుకు.ప్రస్తుతం జరుగుతున్న మోదీ-అదానీ వ్యవహారం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మాయని మచ్చగా మిగిలింది. ఇప్పుడు కేంద్రం తూతూ మంత్రంగా విచారణ జరిపించి ప్రజలను మభ్యపెట్టే అవకాశం లేకపోలేదు. ఆ మాయలో దేశ ప్రజలు చిక్కుకోవచ్చు కూడా. కానీ విదేశీ మదుపరులు ఎందుకు నమ్ముతారు, వారెందుకు మోసపోతారు?అదానీ కుటుంబం మొదట వజ్రాల వ్యాపారం చేసింది. ముడి వజ్రాలను మొదట అదానీ కుటుంబం ఏ ఆఫ్రికా నుంచో దిగుమతి చేసుకున్నది. వాటిని వజ్రాభరణాలుగా మార్చి ఎగుమతి చేసింది. ఎగుమతుల ప్రోత్సాహకానికి ప్రభుత్వం కొన్ని రాయితీలు ఇచ్చింది. ఆ రాయితీలను పొందాలంటే సరైన ఆధా రాలను చూపించాలి. కానీ, అదానీ కుటుంబం దిగుమతులు, ఎగుమతులు జరిగినట్టుగా నకిలీ కాగితాలను సృష్టించింది. అదానీ వ్యాపారం అక్కడి నుంచి ప్రారంభమైంది. మొదటి రాయితీగా అదానీ కుటుంబం రూ.680 కోట్లు కొట్టేసింది. నయా పైసా పెట్టుబడి లేకుండానే అదానీ వ్యాపారం ఇలా షురువైందన్నమాట. వాస్తవమేమంటే వజ్రాల దిగుమతి, ఎగుమతి అనేది ఒక భ్రమ. ఇలా ప్రభుత్వ రాయితీలు పొందడం కోసమే డొల్ల కంపెనీలు కోకొల్లలుగా అదానీ కుటుంబం సృష్టించింది.అదానీ డొల్ల కంపెనీలు పొందిన ప్రభుత్వ రాయితీ సొమ్ము ఎవరిదో కాదు, ప్రజలు చెల్లించిన పన్నులే. అదానీ కుంభకోణానికి సహకరించిన వారు కేతన్ పరేఖ్ లాంటి ఆరితేరిన ఆర్థికనేరగాళ్లు. ఆర్థిక నేరాలు చేసి ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు దొరకని, పరారీలో ఉన్న నిందితులంతా అదానీకి భాగస్వాములు. పరారీలో ఉన్న ఆర్థిక నేరగాని కుమారుడికి అదానీ తన కూతురునిచ్చి పెళ్లి చేశాడు. వీరి ప్రత్యేకత ఏమంటే..ఓవర్ ఇన్వాయిసింగ్% ఉదాహరణకు అదానీ సోలార్ పవర్ ధర. వారు కొనుగోలు చేసిన మెషినరీ ఖరీదు, ఉత్పత్తి వ్యయాన్ని జోడించి లాభసాటిగా విద్యుత్‌ను ప్రభుత్వానికి అమ్ముతారు. ప్రభుత్వం కొనుగోలు చేసే విద్యుత్ ధరను నిర్ధారించడానికి రెగ్యులేటరీ అథారిటీ ఉంటుంది. ఇందులో మోసం ఎక్కడుందంటే, అంతర్జాతీయ మార్కెట్‌లో వారు కొనుగోలు చేసిన సోలార్ ఎక్విప్‌మెంట్ వంద కోట్లు ఉందనుకుందాం. దాన్ని ఒక కంపెనీ రెండు వందల కోట్లకు కొంటుంది. మరో కంపెనీ దీన్నే రెండు వందల కోట్లకు కొంటుంది. దాన్నీ కొనుగోలు చేసిన మరో కంపెనీ దాన్ని 800 కోట్లకు అమ్ముతుంది. అదానీ ఆ 800 కోట్ల ఎక్విప్‌మెంట్ వ్యయానికి ఉత్పత్తి వ్యయాన్ని జోడించి సోలార్ విద్యుత్‌కు ధర నిర్ణయించి ప్రభుత్వానికి అమ్ముతారు. దీన్నే ఓవర్ ఇన్వాయిసింగ్ అంటారు. ఆ రకంగా బొగ్గును ఉపయోగించి విద్యుత్ ఉత్పత్తి చేసే మన జెన్‌కో లాంటి కంపెనీకి అదానీ అమ్ముతాడు. ఈ జెన్‌కో కంపెనీలు కనీసం 10 శాతం అదానీ బొగ్గును కొనాలనేది కేంద్ర ప్రభుత్వం విధించిన నిబంధన. అక్కడ రూపాయికి కొన్న దాన్ని ఇక్కడ మన జెన్‌కోకు రూ.10కి అమ్ముతారు. ఆ మొత్తాన్ని విద్యుత్ వినియోగదారులు చెల్లించాలి. ప్రపంచ పెట్టుబడిదారి వ్యవస్థలో మన దేశం కూడా ఒక భాగం. మనకూ విదేశీ పెట్టుబడులు వస్తుంటాయి, ఇతర దేశాల్లో మనమూ పెట్టుబడులు పెడుతాం. అదానీకి 30 దేశాల్లోవ్యాపారాలు, పెట్టుబడుల లావాదేవీలున్నాయి. మన దేశంలో అయితే అదానీని కాయడానికి మోదీ ఉన్నాడు. మరి ప్రపంచం మొత్తమ్మీద అదానీని కాయడానికి ఎవరుంటారు?. నిబంధనలకు విరుద్ధంగా అదానీ ఉంటే ఐఎంఎఫ్‌నో, వరల్డ్ బ్యాంకో కాయడానికి సిద్ధంగా ఉండదు కదా?ఇక్కడ అదానీ ఆస్తులు పెరగడం, తగ్గడం ముఖ్యం కాదు. అండర్ ఇన్వాయిసింగ్, ఓవర్ ఇన్వాయిసింగ్‌ల ద్వారా జరిగే మోసం ముఖ్యమైనది. ప్రభుత్వం అదానీకి చదరపు మీటరుకు రూపాయి చొప్పున భూమి అమ్మితే, దాన్నే అక్కడే ఇంకొకరికి రూ.14 చొప్పున లీజుకు ఇస్తాడు. అలా ప్రభుత్వం నుంచి తీసుకున్న అడవులను ధ్వంసం చేసి పర్యావరణానికి విఘాతం కలిగిస్తారు. ఈ విధ్వంసాన్ని ప్రభుత్వం ఎందుకు అడ్డుకోలేదనేది అసలు ప్రశ్న. పర్యావరణానికి అదానీ కంపెనీ కలిగించిన నష్టానికి అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం రూ.200 కోట్ల జరిమానా విధించింది కూడా. కానీ మోదీ ప్రభుత్వం ఆ జరిమానాను రద్దుచేసింది. ఇలా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అదానీకి పలురకాలుగా లబ్ధి చేకూరుస్తూనే వచ్చింది.ఇక స్టాక్ మార్కెట్, స్టాక్ మ్యానిప్లేషన్ విషయానికి వద్దాం. ఇందులో జరిగే నష్టం ఏమంటే% వారి కంపెనీల వాటాలను వారే పెంచి, పెరిగిన వాటాలను వారే కొనుగోలు చేస్తారు. పెరిగిన స్టాక్ వల్ల ఎవరికి నష్టం లేదు కానీ, కృత్రిమంగా పెంచిన స్టాక్‌లను బ్యాంక్‌లు, ఫైనాన్స్ కంపెనీలకు పూచీగా చూపించి బాండ్స్ అమ్మడం. బాండ్స్ అమ్మడమంటే ఏమిటి? అప్పు తీసుకోవడం. బాండ్స్ అమ్మడానికి బ్యాకప్ ఏమిటీ షేర్స్. మరి షేర్ వ్యాల్యూనే పడిపోతే? మరి బాండ్స్ కొన్నవాళ్ల పరిస్థితి ఏమిటి? వీటిని కొన్నవాళ్లలో 34 శాతం బ్యాంకులు, బీమా కంపెనీలే ఉన్నాయి. ఇంకో 34 శాతం ఫారెన్ ఇన్వెస్టర్లది. ప్రైవేట్ వ్యక్తులు కొన్నది చాలా తక్కువ శాతం. ఇందులో హోల్‌సేల్‌గా జరిగిన మోసాలే ఎక్కువ. దీంట్లో విదేశీ మదుపరులకు భారీ గా నష్టం వాటిల్లింది.అదానీ షేర్ల అసాధారణ రీతిలో ఉన్నపళంగా పెరగడంతో విదేశీ మదుపరులకు అనుమానం వచ్చింది. దీంతో వారు హిండెన్‌బర్గ్‌ను రంగంలోకి దింపారు. ఈ సంస్థ షేర్ మార్కెట్లను లోతుగా అధ్య యనం చేస్తూ పెట్టుబడులను పెట్టేవారికి నలహాలు ఇస్తుంది. ఇక్కడ జరిగిందేమంటే పేకాట ఆడటమే తప్పు. అయితే ఆ ఆటలోనూ కొన్ని నిబంధనలు పాటించాలి. పాటించకపోతే.. నిర్వాహకులకు చర్య తీసుకునే అధికారం ఉంటుంది. ఇప్పుడు అంతర్జాతీయంగా స్టాక్‌మార్కెట్ వ్యాపారాల్లోనూ అదానీ నిబంధనలను ఉల్లంఘించాడు. వాటినే హిండెన్‌బర్గ్ బయటపెట్టింది. స్టాక్ మార్కెట్‌లో జూదం ఆడే వారందరిని అదానీ మోసం చేస్తున్నాడని, అంతర్జాతీయ సంస్థలను అప్రమత్తం చేస్తూ హిండెన్‌బర్గ్ తన పరిశోధన నివేదికను బయటపెట్టింది.ఇది అదానీ వ్యాపార సామ్రాజ్యం. ఇందులో విమానాశ్రయాలున్నాయి, ఓడ రేవులు, రైల్వేలు కూడా ఉన్నాయి. వీటిని లీజుకు తీసుకోవడం, వాటిద్వారా జరిగే ఎగుమతులు, దిగుమతులపై ఒక కమిషన్ ఏజెంట్‌గా చార్జీలు వసూలు చేయడం వరకే అదానీ సంస్థ పరిమితం. అందుకే టాటా, బిర్లాల మాదిరిగా అదానీ వద్ద ఉద్యోగులు లక్షల సంఖ్యలో ఉండరు. వేలల్లో మాత్రమే ఉంటారు. దీంతో ఖర్చు తక్కువ, లాభాలు ఎక్కువ. ఆ మాటకొస్తే ముందు నుంచి బడా పారిశ్రామికవేత్తలుగా ఉన్న టాటా, బిర్లాల కంటే ఎక్కువ సంపదనను స్వల్ప వ్యవధిలో అదానీ కూడబెట్టాడు.అదానీ చేసే వ్యాపారాల వల్ల ప్రజలకేం నష్టం అన్నది ఇప్పుడు ప్రజలు అర్థం చేసుకోవాలి. తాను లీజుకు తీసుకున్న ఎయిర్ పోర్టులు, పోర్టులలో హాండ్లింగ్ చార్జీలను పెంచితే ఆ భారాన్ని టికెట్లు, చార్జీల రూపంలో ప్రజల నుంచి వసూలు చేస్తాడు. ఇవేకాకుండా రైల్వే గ్యారేజీలను, ఆహార ఉత్పత్తులను నిలువ చేసే గోదాములను కూడా అదానీ గ్రూప్ లీజుకు తీసుకుంటుంది. ఉత్పత్తి రంగంలో పెట్టుబడులు పెట్టకుండా ప్రభుత్వం, ప్రభుత్వరంగ సంస్థల పెట్టుబడులతో నెలకొల్పిన మౌలిక సదుపాయాలను హస్తగతం చేసుకోవడమే అదానీ పని. సంపద, ఉత్పత్తి సృష్టించే పని చేయకుండా కొల్లగొట్టడమే అదానీ సంస్థ ఏకైక లక్ష్యం. దీనికి ప్రభుత్వ ప్రోత్సాహం, అండదండలు ఉంటాయి.ప్రపంచ పెట్టుబడిదారి వ్యవస్థలో మన దేశం కూడా ఒక భాగం. మనకూ విదేశీ పెట్టుబడులు వస్తుంటాయి, ఇతర దేశాల్లో మనమూ పెట్టుబడులు పెడుతాం. అదానీకి 30 దేశాల్లో వ్యాపారాలు, పెట్టుబడుల లావాదేవీలున్నాయి. మన దేశంలో అయితే అదానీని కాయడానికి మోదీ ఉన్నాడు. మరి ప్రపంచం మొత్తమ్మీద అదానీని కాయడానికి ఎవరుంటారు?. నిబంధనలకు విరుద్ధంగా అదానీ ఉంటే ఐఎంఎఫ్‌నో, వరల్డ్ బ్యాంకో కాయడానికి సిద్ధంగా ఉండదు కదా? భారత ప్రభుత్వం ప్రపంచ మదుపరులకు విశ్వాసం కలిగించలేని పక్షంలో భారతదేశానికి విదేశీ పెట్టుబడుల రాక తగ్గే ప్రమాదం ఉన్నది. తత్ఫలితంగా విదేశీ మారకద్రవ్యం, ఆర్థిక సంక్షోభాలు తలెత్తుతాయి. భారత ప్రభుత్వానికి అదానీ విశ్వాసం ఉంటే సరిపోదు, ఐఎంఎఫ్, వరల్డ్ బ్యాంకుల విశ్వాసం కూడా అవసరం. అప్పుడే ప్రపంచ మదుపరుల విశ్వాసాన్ని పొందగలుగుతాం.ఇక స్టాక్ మార్కెట్, స్టాక్ మ్యానిప్లేషన్ విషయానికి వద్దాం. ఇందులో జరిగే నష్టం ఏమంటే%ూ% వారి కంపెనీల వాటాలను వారే పెంచి, పెరిగిన వాటాలను వారే కొనుగోలు చేస్తారు. పెరిగిన స్టాక్ వల్ల ఎవరికి నష్టం లేదు కానీ, కృత్రిమంగా పెంచిన స్టాక్‌లను బ్యాంక్‌లు, ఫైనాన్స్ కంపెనీలకు పూచీగా చూపించి బాండ్స్ అమ్మడం. బాండ్స్ అమ్మడమంటే ఏమిటి? అప్పు తీసుకోవడం. బాండ్స్ అమ్మడానికి బ్యాకప్ ఏమిటీ షేర్స్. మరి షేర్ వ్యాల్యూనే పడిపోతే? మరి బాండ్స్ కొన్నవాళ్ల పరిస్థితి ఏమిటి? తాజాగా అదానీ వ్యవహారంతో కోల్పోయిన ప్రపంచ మదుపరుల విశ్వాసం పొందాలంటే ఆ దిశగా భారత ప్రభుత్వం నమ్మకం కలిగించాల్సిన అవసరం ఉన్నది. లేకుంటే దేశానికి నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉన్నది. మొత్తంగా ప్రభుత్వానికి అదానీ వ్యవహారం గుదిబండలా తయారైంది. అందుకే మోదీ ప్రభుత్వం లోన భయపడుతున్నా, బయటికి మాత్రం మాకేం సంబంధం లేదన్నట్టుగా మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నది. అందుకే, అదానీ వజ్రాల వ్యాపారం మొదలుకొని స్టాక్‌మార్కెట్ దాకా జరుగుతున్న మోసాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలి. వారిని చైతన్యపరచాలి. హిండెన్‌బర్గ్ అదే చేసింది. అదానీ వ్యవహారం మొత్తం బయటపెట్టేసరికి రాజుగారి దేవతావస్త్రాల వలె దేశం ఒక్కసారిగా భగ్గుమన్నది. ఇందులో అసలు దేశంలో ఏం జరుగుతుం దనే విషయమై ప్రజలు నిజాలను నిగ్గు తేల్చుకోవా ల్సిన అవసరం ఉన్నది.

## మార్చి 1 నుంచి ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె

బెంగళూరు, : ఏడో వేతన కమిషన్ సిఫారసుల అమలుతో పాటు పాతపెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలనే డిమాండ్‌తో మార్చి 1వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు సమ్మెకు సిద్ధమయ్యారు. ఇదే విషయమై రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు షడాక్షరి శనివారం మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగులంతా మూకుమ్మడిగా ఆందోళనలో పాల్గొంటారన్నారు. ఇప్పటికే ప్రభుత్వానికి గడువు ఇచ్చామని, సమస్య పరిష్కారం కానందునే నిరసనల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. వేతనాల పెంపునకు సంబంధించి ప్రభుత్వం నోటి మాటలతోనే జాప్యం చేస్తోందన్నారు. వేతనాల విషయంలో స్పష్టమైన ఆదేశాలు లేవన్నారు. ఇందుకోసం ఏడెనిమిది నెలలుగా వేచి చూస్తున్నామని పేర్కొన్నారు. బడ్జెట్‌లో ప్రకటిస్తారని ఆశించామని, కానీ అటువంటి ప్రస్తావనే లేకుండా చేశారన్నారు. పాతపెన్షన్ విధానం అమలు చేయాల్సిందేనని పట్టుబట్టారు.పెన్షన్‌లోనూ ఎటువంటి స్పష్టత ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన అన్ని సేవలను పూర్తిగా స్తంభింపచేస్తామన్నారు. ఆసుపత్రుల్లో అత్యవసర సేవలు మినహాయించి మిగిలిన సేవలు నిలిచిపోనున్నట్లు తెలిపారు.

## చీ చద్దన్నమా అని చీప్‌గా తీసిపారేయకండి..

## చాలా లాభాలున్నాయ్ ఓసారి తెలుసుకోండి..!



సాధారణంగా చద్దన్నం అంటే ఇష్టపడని వాళ్లే ఎక్కువగా ఉంటారు. కొందరైతే చద్దన్నం అనే మాట వింటేనే వాక్.. అంటారు. అమ్మో.. చద్దన్నం తినడం నావల్ల కాదు అని చెబుతుంటారు. కానీ ఒక్కసారి చద్దన్నంవల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకున్నారంటే ఇకపై చద్దన్నం వద్దు అనే మాట మీ నోట రానే రాదు. రాత్రి మిగిలిన అన్నాన్ని తప్పనిసరి పరిస్థితుల్లో పొద్దున తినడం మాత్రమే కాదు.. రాత్రికి మిగలేలా అన్నం వండుకుని మరీ ఉదయాన్నే చద్దన్నం తింటారు. ఇంతకూ చద్దన్నంలో ఉన్న ఆ గొప్ప తనం ఏంటో తెలుసుకుందామా..?

**చద్దన్నంతో ప్రయోజనాలు..**

చద్దన్నంతో ఎన్ని రకాల లాభాలుంటాయో ఇటీవల అమెరికన్ న్యూట్రిషియన్ అసోసియేషన్ అధ్యయనం చేసి వెల్లడించింది. ఆ అధ్యయనం ప్రకారం.. అన్నం పులిస్తే ఐరన్, పొటాషియమ్, కాల్షియం వంటి సూక్ష్మ పోషకాల స్థాయి పెరుగుతుంది. అందుకే చద్దన్నంలో ఆ పోషకాల పాళ్లు ఎక్కువగా ఉంటాయి. ఉదాహరణకు రాత్రి వండిన అన్నంలో 100 గ్రాములకు 3.4 మిల్లీ గ్రాముల ఐరన్ ఉంటే.. తెల్లారేసరికి అది 73.91 మిల్లీ గ్రాములకు పెరుగుతుంది. బీ6, బీ12 విటమిన్లు కూడా ఎక్కువగా లభిస్తాయి. అందుకే చద్దన్నం తింటే శరీరం తేలికగా ఎనర్జిటక్‌గా ఉంటుంది. అంతేగాక చద్దన్నంతో శరీరానికి కావాల్సినంత బ్యాక్టీరియా లభిస్తుంది. వేడి చేయడం కారణంగా శరీరంలో కలిగే దుష్ఫలితాలను చద్దన్నం తగ్గిస్తుంది. తరచూ చద్దన్నం తినడంవల్ల పీచుదనం పెరిగి మల బద్ధకం, నీరసం లాంటి సమస్యలు తగ్గిపోతాయి. అదేవిధంగా రక్తపోటు (బీపీ) అదుపులో ఉండి, ఆందోళన తగ్గుతుంది. శరీరం ఎక్కువసేపు ఉల్లాసంగా ఉండటానికి తోడ్పడుతుంది. అంతేగాక ఒంట్లోని అలర్జీ కారకాలు, మలినాలు తొలగిపోతాయి. పేగుల్లో అల్సర్ల వంటివి ఉంటే తగ్గిపోతాయి. ఎదిగే పిల్లలకు కూడా చద్దన్నం మంచి పౌష్టికాహారం.

**లావుగా ఉన్నోళ్లు సన్నబడొచ్చు.. బక్కపలుచగా ఉన్నోళ్లు లావు కావచ్చు..**

తరచూ చద్దన్నం తినడంవల్ల సన్నగా ఉన్నవాళ్లు లావయ్యేందుకు, లావుగా ఉన్నవాళ్లు సన్నబడేందుకు కూడా అవకాశం ఉంది. లావు తగ్గాలంటే రాత్రి మిగిలిన అన్నాన్ని రాత్రే చల్లలో నానబెట్టుకుని ఉదయాన్నే తినాలి. రోజూ ఇలా చేయడంవల్ల స్థూలకాయులు క్రమంగా లావు తగ్గుతారు. అదేవిధంగా రాత్రి మిగిలిన అన్నంలో పాలుపోసి చిటికెడు పెరుగుతో తోడేసుకుంటే తెల్లారేసరికే తోడన్నం తయారవుతుంది. నిత్యం ఈ తోడన్నం తినడంవల్ల సన్నగా ఉన్నవాళ్లు క్రమంగా ఒళ్లు చేస్తారు. ఇలా పాలతో తోడేసిన అన్నాన్నిగానీ, చల్లలో నానబెట్టిన అన్నాన్నిగానీ నేరుగా తినబుద్ధికాకపోతే వాటికి ఉల్లిముక్కలు, టమాటా, క్యారెట్ లాంటివి కలుపుకుని తాలింపు పెట్టుకుని కూడా లాగించొచ్చు. అయితే, ఇలా చేసి పెట్టుకున్న చద్దన్నాన్ని తప్పనిసరిగా ఉదయాన్నే తినాలి. మరింత ఆలస్యం చేస్తే అది ఎక్కువగా పులిసి అనారోగ్యం బారినపడే ప్రమాదం ఉంది.

## రక్తపోటును తగ్గించుకోవాలా..?

### అయితే, ఈ ఆహారాల్లో మార్పులు చేసుకోండి..!



మన జీవనశైలి, తీసుకుంటున్న ఆహారాల కారణంగా మనలో రక్తపోటు సమస్యలు వస్తున్నాయి. పని ఒత్తిళ్లు, ఇంటా బయటా సమస్యల కారణంగా రక్తపోటు ప్రస్తుతం అందరిలో సర్వసాధారణమైందని చెప్పాలి. బీపీ మనిషి నుంచి మనిషికి వయస్సు పెరుగుతున్నకొద్దీ మారుతుంది. అలాగే, సాధారణ వ్యక్తిలో రక్తపోటు ఉదయం నుంచి సాయంత్రానికి కొన్ని మార్పులు చెందుతుంది. ఆరోగ్యవంతుల రక్తపోటు సిస్టోలిక్ ప్రెషర్‌లో 90 నుంచి 120 మి.మీ, డయాస్టోలిక్ బ్లడ్ ప్రెషర్‌లో 60 నుంచి 80 మి.మీ గా ఉంటుంది.అధిక రక్తపోటు గుండె జబ్బులు, స్ట్రోక్, గుండె వైఫల్యం, మూత్రపిండాల వ్యాధులు రావడానికి అవకాశాలను పెంచుతుంది. బీపీ అతి తీవ్ర స్థాయికి పెరిగినప్పుడు విపరీతమైన తలనొప్పి, నిద్రలేమి, చూపు మసకబారటం, విపరీతమైన అలసట, చెవుల్లో రింగుమని శబ్దాలు రావడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గుండె దడ, తికమక పడటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. గుండెకు రక్తం అందించే ధమనులు కుచించుకుపోతాయి. మెదడులో రక్తనాళాలు చిట్లిపోయి పక్షవాతం రావొచ్చు. కళ్లు దెబ్బతింటాయి. అయితే, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా, సరైన ఆహారాలు తినడం ద్వారా అధిక రక్తపోటును సులభంగా అదుపులో ఉంచుకోవచ్చు.

దాగి ఉన్న సోడియం..

ఆహారాల్లోని సోడియం స్థాయిలు రక్తపోటును పెంచుతుంది. తక్కువ క్యాలరీలు లేదా జీరో షుగర్ అని లేబుల్ చేసిన ఆహారాలు శరీరం బరువు తగ్గడంలో సహాయపడతాయనే నమ్మకంతో మనం తరచుగా తింటుంటాం. ఇక్కడ విషయమేమిటంటే ఈ వస్తువులన్నింటిలో సోడియం ఎక్కువగా ఉంటుంది. ఇది మనలో రక్తపోటును పెంచడమే కాకుండా ఉబ్బరాన్ని కలిగిస్తుంది. మన శరీరం ఆకారాన్ని మార్చేస్తుంది. ప్యాక్ చేసిన ఆహారాలను తినకుండా చూసుకోవడం చాలా ఉత్తమం. ప్యాకేజ్డ్ ఫుడ్స్ తినే ముందు వాటి లేబుల్‌ని చదవాలి.

సమతుల్య ఆహారం..

మనం రోజంతా శక్తి కలిగి ఉండేందుకు, ఉత్సాహంగా పనిచేసుకునేందుకు అన్ని రకాల విటమిన్లు, ఖనిజాలు ఉండే ఆహారాలను తీసుకోవాలి. రక్తపోటును నివారించుకోవడంలో %ణూూ% ఆహారాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి. ముడిపండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, తక్కువ కొవ్వు ఉండే పాల ఉత్పత్తులు తీసుకోవడం వల్ల రక్తపోటును పెరగకుండా చూసుకోవచ్చు. ఆహారాల్లో కొలెస్ట్రాల్‌ను సంతృప్త కొవ్వులను పరిమితం చేసుకోవడంపై దృష్టిపెట్టాలి.

కెఫిన్ మానుకోవడం..

మనలో చాలా మందికి కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కాఫీ తాగగానే దాని నుంచి కెఫీన్ రక్తప్రవాహంలోకి ప్రవేశిస్తుంది. మొదటి సిప్‌లు టేస్టీగా ఉన్నా.. ఆ తర్వాత దాని ప్రభావం విపరీతంగా ఉన్నది బోధపడుతుంది. అడ్రినల్ గ్రంథులు మరింత ఆడ్రినలిన్‌ను విడుదల చేయడానికి కెఫిన్ కారణమవుతుంది. ఇది రక్తపోటును పెంచుతుంది. అందుకని, కెఫీన్‌ను తగ్గించుకోవడం లేదా డికాఫ్ కాఫీ లేదా ఇతర ప్రత్యామ్నాయాలకు మారడం ఉత్తమం.

ఫైబర్ ఎక్కువ అవసరం..

రక్తపోటును తగ్గించడంలో సహాయపడే మరో ఉత్తమ మార్గం.. ఫైబర్ ఎక్కువగా లభించే ఆహారాలు తీసుకోవడం. ఓట్స్, తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు వంటి ఆరోగ్యకరమైన ఆహారాలను ఎక్కువగా తినడం అలవాటు చేసుకోవాలి. ఇవి పెద్ద ప్రేగులో పులియబెట్టినప్పుడు బయోయాక్టివ్ ఉత్పత్తులను ఉత్పత్తి చేసి రక్తపోటును తగ్గించడంలో ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. మిల్క్ ఓట్స్ తినడం ద్వారా రోజును ప్రారంభించడం చాలా ఉత్తమం. ఇది రక్తపోటు సమస్యను నివారిస్తుంది.

# టీడీపీ వారే ట్రాక్టర్ ను తగలబెట్టుకొని వైసీపీ పార్టీ పై దుష్ప్రచారం చేస్తున్నారు

## విలేకరుల సమావేశంలో ఎంపీపీ మేకల. శారద శ్రీనివాస్ రెడ్డి జడ్పిటిసి షఫీ



కారంపూడి..ఫిబ్రవరి26...ప్రజాపాలన... ప్రతినిధి :ఇటీవల మిరియాల లో జరిగిన ట్రాక్టర్ దహన సంఘటనలో వైసీపీ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని టిడిపి నాయకులు సింపతి కోసం తమ ట్రాక్టర్ను ను తెలుగుదేశం పార్టీ వారే తగలబెట్టుకొని నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఎంపీపీ మేకల శారద శ్రీనివాస్ రెడ్డి జడ్పిటిసి షేక్ షఫీ అన్నారు ఆదివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మిరియాల గ్రామంలో శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మాచర్ల ఎమ్మెల్యే జిల్లా అభివృద్ధి కమిటీ చైర్మన్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు మిర్యాల గ్రామానికి చేరుకొని వీరబ్రహ్మేంద్ర స్వామివారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు ఎవరు పిలవకపోయినా గ్రామాల్లో అలజడి సృష్టించడానికి మిరియాల గ్రామానికి బ్రహ్మారెడ్డి వచ్చారని కొంతమంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆయనని ట్రాక్టర్ పై ఎక్కించుకొని ఊరేగింపుగా తీసుకువచ్చారు గ్రామానికి చెందిన బత్తుల ఆవులయ్య తన ట్రాక్టర్ పై బ్రహ్మారెడ్డిని ఎక్కించుకొని వచ్చి కార్యక్రమం అనంతరం పథకం ప్రకారం రాత్రిపూట ట్రాక్టర్ని తగలబెడితే తెలుగుదేశం పార్టీ అధిష్టానం డబ్బులు ఇస్తుంది అన్నభావనతో ఆవులయ్యే ట్రాక్టర్ ని తగలబెట్టుకుని వైసీపీ నాయకులు తగలబెట్టారని దుష్ప్రచారం చేస్తున్నారని వాస్తవానికి ఫైనాన్స్ కంపెనీకి ఆవులయ్య బకాయి ఉండటంతో నేడు రేపు కంపెనీవారు ట్రాక్టర్ నితీసుకెళ్తారని భావించి ట్రాక్టర్ ని తగలబెట్టి ఇన్సూరెన్స్ కోసం నాటకం అడి వైసిపి వాళ్లపై బురదజల్లే కార్యక్రమం తెలుగుదేశం నాయకులు చేపట్టారని వారు అన్నారు ఇటీవల కారంపూడి మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు గోళ్ళ సురేష్ యాదవ్ మద్యం మత్తులో పిడుగురాళ్ల నుంచి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తు ప్రమాదవశాత్తు పడి వైసిపి నాయకులు తమని కోటి దాడి చేశారంటూ ఆరోపణలు చేశారని తెలుగుదేశం పార్టీ నాయకలు వైసిపి నాయుకులు పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు అని వారు అన్నారు ఈ సంఘటనలపై పోలీసు శాఖ విచారణ జరిపి నిజమైన దూషలపై చర్యలు తీసుకోవాలని వైసిపి నాయుకులు కోరారు త్వరలోనే అభివృద్ధిని అడ్డుకుంటున్న తెలుగుదేశం పార్టీ నాయకులను ప్రజలు వెంటపడి కొట్టే రోజులు దగ్గరపడ్డాయని వారు అన్నారు మాచర్ల నియోజకవర్గంలో బ్రహ్మారెడ్డి వచ్చినా తరువాత గ్రామాలలో గొడవలు ఎక్కువయ్యాయని వారు అన్నారు మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇద్దరు ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేస్తుంటే మనుగడ కోసం మాచర్ల టిడిపి ఇన్చార్జి జుల్లకంటి బ్రహ్మారెడ్డి గ్రామాలలో అలజడులు సృష్టించి మళ్లీ ఫ్యాక్షనిజాన్ని ప్రోత్సహిస్తున్నారని వారు అన్నారు తెలుగుదేశం నాయుకులకు దమ్ముంటే అభివృద్ధి లో పోటీ పడాలి తప్ప గ్రామాలలో రెచ్చగొట్టి ఏదో సాధిద్దామని అనుకుంటే తెలుగుదేశం పార్టీ నాయుకుల ఆటలు ఇక సాగనీయబోమని వైసీపీ నాయుకులు అన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాతూరి రామిరెడ్డి కొమెర పిచ్చయ్య అంతరగడ్డ ఏసోబు ఒప్పుచెర్ల సర్పంచ్ మాజీ సర్పంచ్ రాము దీని అంజయ్య బత్తిన వెంకయ్య పాలకుర్తి నరేంద్ర కరీం చల్ల అనిల్ జొన్నల గడ్డ శీను చింతపల్లి అమరయ్య షేక్ మస్తాన్ తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖాధికారుల నిర్లక్ష్యం... షిఫ్ట్ ఆపరేటర్ మృతి



శ్రీకాలహాస్తి ప్రజాపాలన ప్రతినిధి: తొట్టంబేడు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం ఓ షిఫ్ట్ ఆపరేటర్ నిండు ప్రాణాల్ని బలిగొంది. బోనుపల్లి సబ్ స్టేషన్ లో తనదికాని మరమ్మతు పనులు చేస్తూ గిరీష్ అనే ఒప్పంద షిఫ్ట్ ఆపరేటర్ శనివారం విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. మృతుడి బంధువుల కథనం మేరకు.. శ్రీకాళహస్తి పట్టణంలోని వీఎంపల్లికి చెందిన గిరీష్(29) మండలంలోని 33కేవీ బోనుపల్లి సబ్ స్టేషన్ లో ఒప్పంద షిఫ్ట్ ఆపరేటర్ గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో శనివారం సబ్ స్టేషన్ లో మెయింటినెన్స్ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. ఆ సమయంలో మరో ఒప్పంద షిఫ్ట్ ఆపరేటర్ రమేష్ అదృష్టవశాత్తు ప్రాణాలు దక్కించుకున్నాడు. అయితే గిరీష్ మృతి వెనక విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం ఉందని ఆరోపణలు వస్తున్నాయి. సబ్ స్టేషన్ మరమ్మత్తులకు ప్రత్యేక టీం అక్కడకు వచ్చినా షిఫ్ట్ ఆపరేటర్లను మరమ్మత్తు పనులకు వినియోగించడం విమర్శలకు దారి తీస్తోంది. అంతేకాకుండా సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు చేసేటప్పుడు అన్ని లైన్లలో విద్యుత్ సరఫరా జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. పొరపాటు ఎవరు చేశారో తెలియదు గానీ ఒక లైన్లో మాత్రం విద్యుత్ సరఫరా జగిరి అదే లైను గిరీష్ కు తగిలి అతని మృతికి కారణమైంది. మృతుడు గిరీష్ కు భార్య, మూడేళ్లు కూడా నిండని పాప, బాబు ఉన్నారు. గిరీష్ మృతితో వీఎంపల్లిలో విషాదం అలుముకుంది.

## హిందూ స్మశాన వాటిక పనులకు శ్రీకారం



కారంపూడి. .ఫిబ్రవరి 26.... ప్రజాపాలన... ప్రతినిధి :పట్టణంలోని హిందూ స్మశాన వాటిక పనులకు శ్రీకారం చుట్టిన ఆర్యవైశ్య సంఘం నాయకులు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర అమ్మవారు దేవస్థానం నుండి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భారీగా ఆర్యవైశ్యుల ర్యాలీతో హిందూ స్మశాన వాటిక కాడికి వెళ్లి పనులకు శ్రీకారం చుట్టి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు స్థానికంగా ఉన్న ప్రజలు ట్రాక్టర్ ను అడ్డుకోవడంతో కొద్దిసేపు ఆర్యవైశ్యులకు స్థానిక ప్రజలకు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పెద్దలు ఆర్యవైశ్య యువకులు ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు బ్రాహ్మణ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్ పై చర్యలు తీసుకోవాలి: పిల్లి జయరాజు



నందిగామ ఫిబ్రవరి 26 ప్రజా పలన ప్రతినిధి: భార తరత్న ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాదును వెంటనే అరెస్టు చేయాలని ఎస్ విశ్రాంత ఉ పాధ్యా యులు పిల్లి జయరాజు సిఐ కి ఫిర్యాదును అందజే శారు. హమారా ప్రసాదు అంబేద్కర్ ప్రస్తుతం జీవించి ఉన్నట్లయితే గాడ్సేలాగా అతని చంపి ఉండేవాడినని అనటం దేశద్రోహం కింద వస్తుందని ఫిర్యాదుదారు అ న్నారు ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవా ల ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డి వైదాసు ముస్లిం నాయకులు ఖాజా తదితరులు పా ల్గొన్నారు

## పెరమసాని నరసింహారావు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు పరామర్శ



చందర్లపాడు ఫిబ్రవరి 26 ప్రజాపాలన ప్రతినిధి: మం డలపరిధిలోని తుర్లపాడు గ్రామంలో వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ నాయకులు పెరమసాని నరసింహారావు గారి తండ్రి పెరమసాని పున్నయ్య సంస్మరణ కార్య క్రమంలో ఎమ్మెల్యే పాల్గొనిఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారుఅనంత రం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు పాల్గొన్నారు

## కార్మిక వర్గ సమస్యల పరిష్కారానికై రాజీలేని పోరాటాలకు సిద్ధమవుదాం: ఇఫ్టూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్వర్లు పిలుపు



శ్రీకాకుళం జిల్లా: ప్రజాపాలన ప్రతినిధి: శ్రీకాకుళంలో జరుగుతున్న ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర మహాసభల రెండవ రోజు ఆదివారం రాష్ట్ర ఉద్యమ నిర్మాణ సమీక్షను రాష్ట్ర సహాయ కార్యదర్శి జె. వెంకటేశ్వర్లు ప్రవేశపెట్టారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న కె. పోలారి అనారోగ్య కారణంగా హాజరు కాకపోవటంతో జె. వెంకటేశ్వర్లు ప్రవేశపెట్టారు. 2015 నుండి 2023 జనవరి వరకు జరిగిన కార్యకలాపాల నివేదికను ఆయన మహాసభ ముందుంచారు. 8 సంవత్సరాల కాలంలో చేపట్టిన కార్యకలాపాలను ఆయన వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలపై సాగించిన పోరాటాలను సోదాహరణంగా వివరించారు. అదేవిధంగా సమాజంలో ఉద్యోగులు, రైతాంగం, మహిళా, దళిత, ఆదివాసి తదితర వర్గాలు చేపట్టిన ఉద్యమాలకు సంఘీభావంగా చేపట్టిన కార్యక్రమాలను తెలియజేశారు. ప్రధానమైన జూట్ హమాలీ, అరబిందో, మోటారు, భవన నిర్మాణం తదితర రంగాలలో ప్రభుత్వాల అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక వైఖరులను ఆయన విమర్శించారు. అన్ని వర్గాల కార్మికులు సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు. గత ఎనిమిది సంవత్సరాల లో సాధించిన విజయాలను, ఎదుర్కొన్న కష్టనష్టాలను, లోపాలను, భవిష్యత్తులో చేపట్టవలసిన కర్తవ్యాలను కూడా ఆయన తెలియజేశారు. కార్మిక వర్గ సమస్యల పైన ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ రోజు మహాసభలో రాష్ట్ర అధ్యక్షులు పి. ప్రసాద్, ఉపాధ్యక్షులు ఎం. వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ఆర్.హరి కృష్ణ, కోశాధికారి యు. వెంకటేశ్వరరావు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. నిన్న సాయంత్రం నుండి జరుగుతున్న రాష్ట్ర మహాసభలకు మొత్తం 15 జిల్లాల నుండి 260 మంది ఎంపికైన ప్రతినిధులు హాజరయ్యారు. ఇందులో 74 మంది అనగా 30% మంది మహిళలు కూడా పాల్గనడం విశేషం. అంగనవాడి, ఆశ, ,హమాలీ,మోటార్,జూట్,భవన నిర్మాణ రంగం మరియు వివిధ ఫ్యాక్టరీలకు సంబంధించిన కార్మిక ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం క్రాంతి నీలం రాజు,డి. గణేష్ లు పర్యవేక్షించారు.

## కుంటముక్కల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సర్పంచ్ వంగూరి కుమారి కెనడి శ్రీకారం





జి.కొండూరు:ఫిబ్రవరి 26:(ప్రజాపాలన న్యూస్):జి.కొండూరు మండల పరిధిలోని కుంటముక్కల గ్రామంలో,మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ఆదేశాలతో,కుంటముక్కల గ్రామ సర్పంచ్ వంగూరి కుమారి కెనడి,పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.కుంటముక్కల గ్రామంలో జగనన్న హౌసింగ్ లే అవుట్ లోని డైరెక్టు పంపింగ్ మోటర్ పై నుండి విడిపోయిన బోరులో పడిపోవడం జరిగింది.విషయాన్ని గమనించిన గ్రామ సర్పంచు వంగూరి కుమారి కెనడి,వెంటనే స్పందించి,నర్సాపూర్ నుంచి మోటర్ పైకి లాగి రిపేరు చేసే వారిని పిలిపించి, మోటర్ ను పైకి తీపించడం జరిగింది.అలాగే జగనన్న లేఅవుట్ కాలనీలో ఇల్లు నిర్మించుకునే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరైన వసతులు ఏర్పాటు చేస్తానని,సర్పంచ్ వంగూరి కెనడా కుమారి తెలిపారు.అలాగే కొత్త ఎస్సీ కాలనీలో ప్రమాదకర పరిస్థితిలో ఉన్న కరెంటు ఫోల్ ని పరిశీలించి,జి.కొండూరు మండల ఎలక్ట్రికల్ ఇంజనీర్ తో మాట్లాడి,ఆ స్తంభాన్ని మార్పు చేసి,కొత్త కరెంటు స్తంభాన్ని వేయనున్నట్లు ఆమె తెలిపారు.అలాగే గ్రామంలో అభివృద్ధిలో భాగంగా ప్రజల ఆరోగ్యంపై అబ్రహం గారి దొడ్డిలో నివాసం ఉంటున్న,పలు కుటుంబాలకు దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని,అలాగే కరెంట్ పోల్స్ ను,వేయించి కరెంటు సరఫరా అయ్యేటట్టు చేస్తానని,గ్రావెల్ రోడ్లు వేయిస్తానని, అలాగే కుంటముక్కల మెయిన్ రోడ్ నుండి సచివాలయం వరకు ఉన్న రోడ్డు పూర్తిగా పాడైపోవడం వలన,గ్రామ ప్రజలకు,వాహనదారులు పలు అవస్థలు పడుతున్నారని,ఈ సమస్యపై మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ తో,మా గ్రామ ప్రజలు పాటి బండ్ల మధుసూదన్ రావు,వంకాయలపాటి చింతయ్య,పామర్తి వెంకటనారాయణ,మాజీ సర్పంచ్ పామర్తి చలపతిరావు లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని,దీనిపై శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ స్పందించి 1.5 కిలోమీటర్లు కొత్త రోడ్డు వేయటానికి 75 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. త్వరలోనే టెండర్ ద్వారా కొత్త రోడ్డు వేయించడం జరుగుతుందని,సర్పంచ్ వంగూరి కుమారి కెనడి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రామకృష్ణ,అసిస్టెంట్ ఏ.ఈ దుర్గ,వార్డు మెంబర్లు,తదితరులు,పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు కొవ్వలి అండ




నరసాపురం, ఫిబ్రవరి 26 (ప్రజాపాలన ప్రతినిధి) :ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై ఇల్లు దగ్ధమై నిరాశ్రయులైన నరసాపురం మండలం ఎల్బీచర్ల గ్రామానికి చెందిన సికిలే భాస్కరరావు, ప్రసాద్ కుటుంబాలను కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్, నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు పరామర్శించి ఆర్థిక సహకారం అందించి అండగా నిలిచారు. శనివారం రాత్రి కొవ్వలి రామ్మోహన్ నాయుడు అగ్ని ప్రమాదానికి గురైన నివాస గృహాలను పరిశీలించారు. భాస్కరరావు, ప్రసాద్ కుటుంబ సభ్యులకు తాము అండగా ఉంటామని ధైర్యం చెప్పి వారికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కొవ్వలి రామ్మోహన్ నాయుడు వెంట పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కొవ్వలి ఫౌండేషన్ వాలంటీర్లు ఉన్నారు.

## వైసీపీ నుంచి జనసేన గూటికి



భీమవరం, ఫిబ్రవరి 26 (ప్రజాపాలన ప్రతినిధి) : జనసేన పార్టీ సిద్ధాంతాలు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, ప్రజా సమస్యలపై ప్రభుత్వంతో జనసేన పార్టీ చేస్తున్నపోరాటాల పట్ల ఆకర్షితులై జనసేన పార్టీలో చేరుతున్నామని వైసీపీ నాయకులు రాయవరపు శ్రీనివాసరావు, చంద్రశేఖర్ లు తెలిపారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం భీమవరం పట్టణం 29వ వార్డుకు చెందిన వైసీపీ నాయకులు రాయవరపు శ్రీనివాసరావు, చంద్రశేఖర్ లు, ఎస్సీ బీసీ సామాజిక వర్గాలకు చెందిన 50 మంది అనుచరులతో జనసేన పార్టీ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు (చినబాబు), ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తుగ నాగరాజు ల సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి చినబాబు జనసేన పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సమిష్టి కృషితో పనిచేసి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా చినబాబు వారికి సూచించారు.

## టిడిపిలోని పదవులకు దేవరపల్లి కోటి రాజీనామ



గుడివాడ : టిడిపి బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరపల్లి కోటి తన పదవులకు రాజీనామ చేస్తునట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయున మాట్లాడుతూ టిడిపి ఇన్చార్జ్ రావి వెంకటేశ్వరరావు తనను ఎంతగానో ప్రోత్సహించడం జరిగిందన్నారు. అయితే ఇటివల కొంత మంది రావి పేరును వాడుకుని పార్టీకి అన్యాయం చేస్తునరన్నారు. అందకే తను పదవులకు రాజీనామ చేస్తున్న తప్ప పార్టీకి కాదన్నారు.



# తమన్నాకు ముద్దు పేరు పెట్టిన బొంబాయి ప్రియుడు



బాలీవుడ్ నటుడు విజయ్ వర్మ- మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా భాటియాతో డేటింగ్ చేస్తున్నట్లు బలమైన పుకార్లు ఉన్నాయి. ఇటీవల అతడు తమన్నా కోసం ఎంపిక చేసిన ఒక అందమైన ముద్దుపేరును వెల్లడించాడు. ఇటీవల బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ లో విజయ్ వర్మ చిత్రం దహద్ ప్రదర్శనపై తమన్నా ప్రశంసల వర్షం కురిపించింది.ప్రతిష్ఠాత్మక సినిమా పండుగలో దహద్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న సహనటులు సోనాక్షి సిన్హా- దర్శకులు రీమా కగ్తి మరియు -రుచికా ఒబెరాయ్- నిర్మాత జోయా అఖ్తర్ లతో కలిసి ఉన్న విజయ్ వర్మ ఫోటోని తమన్నా ఇన్ స్టాలో షేర్ చేసింది. దహద్ బెర్లినేల్ లో ప్రీమియర్ ను ప్రదర్శించిన మొదటి భారతీయ వెబ్ షోగా రికార్డుకెక్కడంతో తమన్నా చిత్రబృందాన్ని అభినందించి వారందరినీ ట్యాగ్ చేసింది. ముఖ్యంగా విజయ్ వర్మపై ప్రశంసలు కురిపించింది. ఇన్ స్టా స్టోరీస్ లో దానిని రీపోస్ట్ చేస్తూ-విజయ్ వర్మ ఆసక్తికర వ్యాఖ్యను రాసాడు. టమోటా - ఫ్లవర్ ఎమోటికాన్ తో థాంక్స్ తమటర్ అని బదులిచ్చారు.ఈ జంటను అభిమానులు సామాజిక మాధ్యమాల్లో నిరంతరం అనుసరిస్తున్నారు. వారి ప్రతి క్షణాన్ని పరిశీలిస్తున్నారు. వెంటనే లవ్ హార్ట్ ఈమోజీలతో స్పందిస్తున్నారు. నిజానికి ఈ అందమైన జంట తమ సంబంధాన్ని ఇంకా అధికారికంగా ధృవీకరించకపోయినా.. ఇద్దరూ ఒకరినొకరు వీడి ఉండలేకపోతున్నారని.. డీప్ గా ప్రేమలో ఉన్నారని అభిమానులు నమ్ముతున్నారు.న్యూ ఇయర్ సందర్భంగా ముద్దులు పెట్టుకున్న వీడియో ఇంటర్నెట్ లో వైరల్ కావడంతో తమన్నా - విజయ్ డేటింగ్ గురించి పుకార్లు మొదలయ్యాయి. ముంబైలో పలుమార్లు ఈ జంట మీడియా కెమెరాలకు చిక్కడంతో ఇద్దరి మధ్యా బలమైన బంధంపై ప్రచారం ఉధృతమైంది. ఈ జంట కూడా త్వరలోనే తమ ప్రమాయణాన్ని అధికారికంగా ప్రకటిస్తారని అభిమానులు భావిస్తున్నారు.

# అందాల హీరోయిన్కు ఇక్కడా తిరస్కారమే



'అందాల రాక్షసి' సినిమాలో లావణ్య త్రిపాఠిని చూసి నిజంగా ఆమె అందాల రాక్షసే అనుకున్నారు కుర్రాళ్లు. ఆ సినిమా కమర్షియల్గా పెద్ద సక్సెస్ కాకపోయినా.. అందులో లావణ్య పాత్ర తన అందం తన హావభావాలకు చాలామంది ఫిదా అయిపోయారు. ఆ సినిమాతో వచ్చిన పేరు.. లావణ్యకు చాలా అవకాశాలే తెచ్చిపెట్టింది. అందులో దూసుకెళ్తా భలే భలే మగాడివోయ్ సోగ్గాడే చిన్నినాయనా లాంటి హిట్లు కూడా ఉన్నాయి.ఐతే ఈ విజయాలు ఇచ్చిన ఊపును తర్వాత లావణ్య కొనసాగించలేకపోయింది. సరైన సినిమాలు పాత్రలు ఎంచుకోలేక ఆమె చూస్తుండగానే ఫేడవుట్ అయిపోయింది. సినిమాల నుంచి దాదాపు కనుమరుగు అవుతున్న దశలో లావణ్య ప్రధాన పాత్రలో 'హ్యాపీ బర్త్డే' అనే సినిమా వచ్చింది. కానీ ఆ సినిమా కూడా బోల్తా కొట్టేయడంతో లావణ్య ఫిలిం కెరీర్ దాదాపుగా ముగిసిపోయింది.సినిమాల మీద ఆశలు వదులుకుని ఓటీటీల్లో అయినా కొత్త కెరీర్ వెతుక్కుందామని అనుకుంది అందాల రాక్షసి. కానీ ఆమె ప్రధాన పాత్రలో రూపొందిన 'పులి-మేక' సైతం నిరాశకు గురి చేసింది. డిజిటల్ ఎంట్రీలోనూ ఆమెకు ఆశించిన ఆరంభం దక్కలేదు.

# జక్కన్నా.. అసలు విషయం మరచితివి కదా!



హాలీవుడ్ క్రిటిక్స్ అసోసియేషన్ అవార్డులలో ఆర్ఆర్ఆర్ సత్తా చాటిన సంగతి ప్రత్యేకంగా ప్రస్తావించాల్సిన అవసరం లేదు. బెస్ట్ యాక్షన్ ఫిలిం బెస్ట్ స్టంట్స్ బెస్ట్ ఇంటర్నేషనల్ ఫిలిం బెస్ట్ ఒరిజినల్ సాంగ్ వంటి అనేక కేటగిరీలలో ఈ సినిమాకు అవార్డులు లభించాయి. ఈ అవార్డులు హాలీవుడ్ క్రిటిక్స్ అసోసియేషన్ అమెరికాలో అందించింది. దీంతో ఈ అవార్డులు అందుకునేందుకు ఈ సినిమాలో రామరాజు పాత్రలో నటించిన రామ్ చరణ్ తో పాటు తన సోదరుడు సినిమా సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి సినిమాటోగ్రఫర్ సెంథిల్ కుమార్ తన కుమారుడు కార్తికేయతో కలిసి రాజమౌళి ఈ అవార్డులు అందుకున్నారు. ఈ అవార్డులు అందుకున్న తర్వాత రాజమౌళి చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి.బెస్ట్ స్టంట్స్ అవార్డు అందుకున్న తర్వాత రాజమౌళి మాట్లాడుతూ హాలీవుడ్ క్రిటిక్స్ అసోసియేషన్ ఈ అవార్డులతో పాటు స్టంట్ కొరియోగ్రాఫర్లు ఫైట్ మాస్టర్ ల పేర్లు కూడా మెన్షన్ చేయాలని అలా చేయడం వల్ల వారికి మరింత గుర్తింపు దక్కుతుందని పేర్కొన్నారు.అంతేకాక ఆర్ఆర్ఆర్ సినిమాని ఇంతలా తీర్చిదిద్దడానికి ప్రపంచవ్యాప్తంగా అనేక మంది ఫైట్ మాస్టర్లు కష్టపడ్డారని వాళ్ళకి కూడా ఈ ప్రశంసలు దక్కాలని ఆయన కామెంట్ చేశారు. అంతేకాక పేరుపేరునా ఆయన కొంతమంది స్టంట్ మాస్టర్లు ఫైట్ మాస్టర్లకు థాంక్స్ కూడా చెప్పారు. అలాగే వండర్ఫుల్ యాక్టర్స్ అయిన ఎన్టీఆర్ రామ్ చరణ్ వంటి వాళ్ళు ఎప్పుడూ ఈ ఫైట్ సీక్వెన్స్ ల కోసం బాడీ డబుల్స్ డూప్స్ వాడలేదని వాళ్లకు కూడా థాంక్స్ అని చెప్పుకొచ్చారు.అయితే ఇక్కడ కచ్చితంగా రాజమౌళి చెప్పిన సలహా కరెక్టే వారికి కూడా గుర్తింపు దక్కి తీరాల్సిందే. అయితే ఇలాంటి భారీ బడ్జెట్ సినిమాని భారీ ఖర్చుతో నిర్మించిన డివివి దానయ్య ప్రస్తావన అసలు లేనే లేదని ఇది ఎంత వరకు కరెక్ట్ అని కొందరు అంటున్నారు. అసలు బెస్ట్ బెస్ట్ ఇంటర్నేషనల్ ఫిలిం అవార్డు ఆయన అందుకోవాల్సిన అవార్డు అని ఆయన లేదు కాబట్టి రాజమౌళి అందుకున్నా ఆయన పేరు అయినా కనీసం మెన్షన్ చేసి ఉండాల్సిందని కామెంట్లు వినిపిస్తున్నాయి.

# సోషల్ మీడియా వెకిలి వేషాలపై 'గురు' నటి ఫైరింగ్



సామాజిక మాధ్యమాల్లో వింత వికృత వెకిలి చేష్టలు సెలబ్రిటీలను తీవ్రంగా హర్ట్ చేస్తున్నాయి. నిరంతరం స్టార్లు తమ వ్యక్తిగత జీవితాల్లోకి ప్రవేశించి నీచంగా సంస్కారం లేని బూతులతో హింసించే టీనేజర్లు .. యువతరం పోకడలను వ్యతిరేకిస్తున్నారు. తమకు ఒక కుటుంబం ఉంటుంది. అన్న చెల్లి అక్క తమ్ముడు అమ్మా నాన్న స్నేహితులు ఉంటారు. పెద్ద కుటుంబం ఉంటుంది.రంగుల ప్రపంచంలో వెండితెర కోసం రకరకాల కాస్ట్యూమ్స్ లో కనిపించాల్సి ఉంటుంది. రకరకాల ఫోటోషూట్లు తప్పనిసరి. అది వారి వృత్తి. కానీ ఏదైనా న్యూడిటీని అపరిమితంగా షేర్ లు చేస్తూ వాటికి బూతు కామెంట్లు రాస్తూ సోషల్ మీడియాల్లో యువతరం వెకిలి చేష్టలకు పాల్పడడాన్ని పలువురు సెలబ్స్ ఇప్పటికే తీవ్రంగా గర్హించారు. చాలామంది మీడియా వేదికలుగా తమ ఆవేదనను వ్యక్తపరిచారు.ఇప్పుడు ఈ జాబితాలో గురు ఫేం రితిక సింగ్ చేరారు. ఇలాంటి చర్యలను సదరు యువనటి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. నాకు కూడా ఒక కుటుంబం ఉంది. నాకు అన్న తమ్ముడు తల్లి తండ్రి ఉంటారు. స్నేహితులు ఉంటారు. వారు సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి వాటిని చూసినప్పుడు తీవ్రంగా ఆవేదన చెందుతారు.తప్పుడు కూతలు రాతలు సరికాదు. హృదయాలు గాయపడతాయి. బాలబాలికలు అభద్రతా భావానికి గురి కాకుండా వారికి బేసిక్ నియమావళిని వివరించాల్సిన వారు తల్లిదండ్రులు గురువులు. ఇతరులను ఎలా గౌరవించాలి? మంచి ఆలోచనలను ఎలా కలిగి ఉండాలి? అన్నది స్కూల్ దశలోనే నేర్పించాలి.పేద తరగతి మధ్య తరగతి లేదా ఇంకేదైనా తరగతి కి చెందినా ఒకరు ఎదుటి వ్యక్తికి గౌరవం ఇచ్చే విధానాన్ని కుటుంబాలు విద్యావ్యవస్థలు పిల్లలకు అలవాటు చేయాలని రితిక సూచించారు. ద్వంద్వార్థాలతో దుష్టత్వంతో సోషల్ మీడియాల్లో పిచ్చి కూతలు కూసే దారుణమైన అహేతుకమైన కల్చర్ ని నాశనం చేయాలంటే దానికి స్కూల్ దశలోనే మార్పు రావాలని సూచించారు.విద్యార్థులను ఎలా తీర్చిదిద్దాలో రితిక ఈ ఇంటర్వ్యూలో వివరించి చెప్పిన విధానం ఎంతో స్ఫూర్తిని నింపుతోంది. అంతేకాదు.. ప్రతి విద్యార్థి (అమ్మాయిలు అబ్బాయిలు) వారానికి ఒకసారి లేదా నెలలో రెండు సార్లు అయినా సెల్ఫ్ డిఫెన్స్ సెమినార్ లలో పాల్గొనాలని కూడా సూచించారు.స్వయం రక్షక సెమినార్ లు విధిగా కండక్ట్ చేయాలి. నేను వెళ్లే కరాటే అకాడెమీలో నేను నాన్నగారితో పాటు సెమినార్ లలో పాల్గొనేదానిని. అలాంటి మార్గదర్శనం నేటితరానికి చాలా అవసరమని రితిక వ్యాఖ్యానించారు. రితిక నటించిన క్రైమ్ థ్రిల్లర్ ఇన్ కార్ వెబ్ సినిమా త్వరలో ఓటీటీలో స్ట్రీమింగుకి రానుంది. లైఫ్ సర్వైవల్ డ్రామా రోడ్ ట్రిప్ రోడ్ ట్రిప్ నేపథ్యంలో ఆద్యంతం ఉత్కంఠ కలిగించే మలుపులతో ఈ ఓటీటీ సినిమా తెరకెక్కింది.

# గుర్రపు స్వారీలో 'మణికర్ణిక' నే మించిపోతుందా?




గుర్రపు స్వారీ చేయడంలో మగధీర రామ్ చరణ్ ఒడుపు స్టైల్ ఎలివేషన్ పెద్ద తెరపై చూసి సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారు ఫ్యాన్స్. కొండవీటి దొంగ - కొదమ సింహం చిత్రాల్లో మెగాస్టార్ చిరంజీవి గుర్రపు స్వారీ ఎంత స్టైలిష్ గా ఉంటుందో అంతకు మించి అని చరణ్ నిరూపించాడు. ఎన్టీ రామారావు- కృష్ణ-కృష్ణం రాజు- బాలకృష్ణ- నాగా ర్జున- ప్రభాస్ - ఎన్టీఆర్ వీళ్లంతా గుర్రపు స్వారీ చేయడంలో నైపుణ్యం ప్రదర్శించడం పెద్ద తెరపై వీక్షించి అభిమానులు ఆనందించారు. కథానాయికల విషయానికి వస్తే.. ఇటీవల మణికర్ణిక చిత్రంలో ఝాన్సీ లక్ష్మీ భాయ్ పాత్రను పోషించిన కంగన అద్భుతంగా గుర్రపుస్వారీ చేయడమేగాక అసమాన పోరాటాలతో అలరించింది. అంతకుముందు రుద్రమదేవి చిత్రంలో అనుష్క గుర్రపుస్వారీ చేసింది.ఇప్పుడు టాలీవుడ్ క్వీన్ సమంత గుర్రపు స్వారీ చేయడం అభిమానులకు బిగ్ సర్ ప్రైజ్. ఓ వైపు మయోసైటిస్ లాంటి ప్రమాదకర రుగ్మతకు చికిత్స పొందుతూనే మొక్కవోని దీక్షతో ఇలా తనని తాను సమంత మలుచుకుంటున్న తీరు ఎందరికో స్ఫూర్తినిస్తోంది. అనారోగ్యం వెంటాడినా కానీ తనని ఎవరూ ఆపలేరని నిరూపిస్తూ ప్రయోగాలు చేస్తోంది. నిరంతరం జిమ్ - యోగాతో మానసిక స్థైర్యాన్ని ప్రదర్శిస్తూ ఆశ్చర్యపరుస్తోంది.ఇప్పుడిలా గుర్రపు స్వారీ చేస్తూ అభిమానుల కంట పడింది. ఈ రోజు సమంత తన ఇన్ స్టాగ్రామ్ ప్రొఫైల్ లో ఈ ఫోటోను పోస్ట్ చేయగానే ఆమె అభిమానులు నుండి లవ్ హార్ట్ ఈమోజీలు వెల్లువెత్తాయి. క్వీన్ గుర్రపు స్వారీ చేస్తోంది అని ఒక అభిమాని వ్యాఖ్యానించాడు. ప్రస్తుతం ఈ ఫోటో సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. యశోద చిత్రంతో విజయం అందుకుని ఇప్పుడు శాకుంతలం చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానుంది సామ్. గుణశేఖర్ దర్శకత్వం వహించిన ఈ పాన్ ఇండియన్ చిత్రం 14 ఏప్రిల్ 2023న విడుదలవుతోంది. సిటాడెల్ వెబ్ సిరీస్ లోను సమంత నటిస్తున్న సంగతి తెలిసిందే. విజయ్ దేవరకొండ సరసన ఖుషి చిత్రంలోను నటిస్తోంది.

# నాని అఖిల్లతో రిస్క్ చేస్తున్నారా?



నాని హీరోగా నటిస్తున్న దసరా సినిమా మార్చి 30వ తేదీన ప్రేక్షకులు ముందుకు వచ్చేందుకు రంగం సిద్ధమవుతోంది. సుకుమార్ శిష్యుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫిలింస్ బ్యానర్ మీద సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో ఇతర భాషలకు చెందిన కీలకమైన నటీనటులు నటిస్తున్నారు. నాని కెరియర్ లోనే మొట్టమొదటి పాన్ ఇండియన్ మూవీగా తెరకెక్కుతుంది.ఈ సినిమాని తెలుగు సహా తమిళ మలయాళ కన్నడ హిందీ భాషల్లో సైతం ఏకకాలంలో విడుదల చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఆసక్తికరమైన విషయం ఏమిటంటే... ఈ సినిమాకి సంబంధించిన తెలుగు హక్కులను చెరుకూరి సుధాకర్ నుంచి చదలవాడ శ్రీనివాసరావు గతంలోని కొనుగోలు చేశారు. అయితే ఆయన కొని కొనుగోలు చేసిన రేటు కంటే నాలుగు కోట్లు ఎక్కువ ఇచ్చి శ్రీనివాసరావు నుంచి దిల్ రాజు దసరా సినిమా హక్కులు కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన తర్వాత దసరా టీజర్ రిలీజ్ అయినప్పటి నుంచి ఏర్పడిన బజ్ తోటి దిల్ రాజు భారీ రేట్లకి అమ్మేస్తున్నారు.ఇప్పుడు దిల్ రాజు అమ్ముతున్న రేట్ల ప్రకారం ఆ సినిమా బ్రేక్ ఈవెన్ అవ్వాలంటే సుమారు 50 కోట్లు కచ్చితంగా రాబట్టాల్సిందే. అయితే నాని మార్కెట్ చూసుకున్నట్లయితే 50 కోట్లు రాబట్టడం అంత సులువేమీ కాదు. సినిమాకి అద్భుతమైన టాక్ వస్తే తప్ప.. ఆ రేంజ్ వసూళ్లు రావడం కష్టమే. మరో సినిమా ఏజెంట్ విషయంలో కూడా ఇలాంటి పరిస్థితి ఎదురవుతున్నట్లుగా తెలుస్తోంది.ఏజెంట్ సినిమాని కూడా అఖిల్ కెరియర్ లో మొట్టమొదటి పాన్ ఇండియా సినిమాగా రూపొందిస్తున్నారు.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com